



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 18 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 87 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి : మోడీ



## గత ప్రభుత్వ హయాంలో

# ఫోన్ల ట్యాప్

### మా ఫోన్ ట్యాప్ జరిగిందనే అనుమానం

### కెసిఆర్,కెటిఆర్‌లు సిగ్గుతో తలదించుకోవాలి

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,జూన్ 17:**
గత ప్రభుత్వం తమ ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు అనుమానం రావడంతోనే సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా ఆయన తన వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది.




## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

### పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు

### చిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు

### డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం

### భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం

### సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు

**జయశంకర్ భూపాలపల్లి,జూన్ 17:**
రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని



## పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తత

### జి7 సదస్సును వీడిన అమెరికా అధ్యక్షుడు

### హుటాహుటిన స్వదేశం యూఎస్‌కు ట్రంప్

**వాషింగ్టన్,జూన్17:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా స్వేదశం బయలుదేరి వెళ్లారు. కెనడా వేదికగా జరుగుతున్న జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా అధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరవాసులు నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగిరావడంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం



## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

### ఒకేరోజు 600మంది ఫోన్ల ట్యాప్

### నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్

### జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు

### మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు





**హైదరాబాద్,జూన్ 17:**
ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు

## ఇండిగో విమానానికి బాంబ్ బెదరింపు

### అత్యసవరసరంగా నాగ్‌పూర్‌లో ల్యాండింగ్

**ముంబై,,జూన్ 17**
:విమానాల్లో సాంకేతిక సమస్యలు, బాంబు బెదిరింపులు ఇటీవలే కాలంలో ఆందోళన కలిగిస్తున్నాయి. గతవారం అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం అనంతరం ఇలాంటి ఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయి. తాజాగా కేరళ రాష్ట్రం




## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

### నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూన్ 17**
: గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని,



# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ హయాంలో ఫోన్ల ట్యాప్

రేవంత్ రెడ్డితో పాటు నా ఫోన్ కూడా ట్యాప్ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదే ఫిర్యాదును గతంలోనూ చేశాను. ఇవాళ వాస్తవాలు బయటకు వచ్చాయి. చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది ఫోన్లను ట్యాప్ చేశారు. 2022 నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిసిందన్నారు. 'కుంభం అనిల్ కుమార్ యాదవ్, గాలి అనిల్‌తోపాటు అనేకమంది ఫోన్లు ట్యాప్ అయినట్లు బయటికి వచ్చింది. ఇవన్నీ చూస్తుంటే, నాడు ఏ రకంగా అధికారాన్ని దుర్వినియోగం చేసి దుశ్చర్యకు పాల్పడ్డారో అర్థమవుతోంది. ప్రజాస్వామ్యంలో నిక్కచ్చిగా పనిచేయాల్సిన అధికారులు.. రాజకీయ నాయకులకు తలొగ్గి అడుగులకు మడుగులొత్తారు. ప్రైవసీ అనేది మా ప్రాథమిక హక్కు.. దానిని కాలరాశారు. పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రావును దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పెట్టారు. నక్సలైట్లకు సానుభూతిపరులుగా ఉన్నారని మమ్మల్ని ట్యాప్ చేయడం సిగ్గుచేటు. కేటీఆర్ సిగ్గుతో తల దించుకోవాలి' 'ఆనాడు మా ఫోన్లు ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేశారు. దానికి మీరు శిక్షార్హులు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే వీరికి శిక్ష పడాల్సిందే. ఇలాంటి దిగజారుడు పనికి ఒడిగట్టిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా శిక్ష పడాలి. సజావుగా విచారణ జరిపి... రాజకీయ నాయకులైనా, అధికారులైనా... బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో (ఖఠనీని। ఃుజూతినిణ అజీబ।) సిట్ అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో బాధితుల నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ప్రక్రియను సిట్ మొదలుపెట్టింది. ఇప్పటికే కొంతమంది బాధితుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన సిట్.. తాజాగా ఈ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించి.. ఆయనకు సమాచారం అందించారు. ఇందులో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు మహేష్ కుమార్ చేరుకున్నారు. దీంతో జూబ్లీహిల్స్ పీఎస్ ముందు కాంగ్రెస్ కార్యకర్తల హడావిడి నెలకొంది. సిట్ కార్యాలయానికి పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని బయటకు పంపించి వేశారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. కాగా.. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా వ్యవహరిస్తున్న మహేష్ కుమార్.. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆ సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ

పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ప్రణీత్ రావును అరెస్ట్ చేసి ఆయనకు సంబంధించి ఫోన్లను రికవరీ చేసిన సమయంలో అందులోని డేటాను విశ్లేషించగా.. మహేష్ కుమార్ గౌడ్‌కు చెందిన అంశాలు బయటపడ్డాయి. దీంతో ఆయన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మహేష్ కుమార్‌ను బాధితుడిగా భావించి ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

గుర్రైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

## అప్పులు...కేసులు...దబాయింపులు !

ఉమ్మడి ఎపి రాష్ట్రాన్ని విడదీసిన తరవాత రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు లక్ష్యం నెరవేరిందా అంటే లేదనే చెప్పాలి. ఉమ్మడి ఎపికన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రం ఏర్పడ్డదే తమ అధికారం కోసం అన్నరీతిలో తెలంగాణలో దాదాపు పదేళ్ల పాటు టిఆర్ఎస్ లేదా బిఆర్ఎస్ రాజ్యమేలింది. ఐదేళ్లపాటు జగన్ కూడా ఎపిని సర్వనాశనం చేసి, అన్నింటా అవినీతిని జొప్పించారు. ఇలా దోపిడీ రాజ్యం నడిచింది. తెలుగు రాష్ట్రాల్లో దోపిడీని ప్రజలు పట్టించుకోకుండా పందేరాలకోసం పడిగాపులు కాస్తున్నారు.

ఇక తెలంగాణలో అయితే ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్పను చేసింది. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేసింది. కాళేశ్వరం పేరుతో లక్షకోట్లు గోదాట్లో పోసారు. ఇది పనికిరాని ప్రాజెక్ట్ అంటూ తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా వ్యాఖ్యానించారు. ఇది వయబుల్ కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపెంకం,చేపల పెంకం, రైతుబంధు, ఈ కార్ రేసు వంటివన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇందులో పెట్టిన డబ్బులన్నీ స్వార్థానికి వాడుకున్నారు. కోట్లల్లో అవినీతి జరిగింది. దీనిపై విచారణ కూడా సీరియస్‌గా సాగడం లేదు. ఏడాదిన్నరయినా ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కూసూ తేలడం లేదు. ఇవన్నీ మరచిపోయి కెటిఆర్ సవాళ్లు విసురుతున్నారు. హరీష్ రావు విమర్శలు చేస్తున్నారు. కవిత ఒంటికాలు మీద లేస్తున్నారు. మా నాయనకు నోటీసులు ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము తప్ప ఇతరులు పాలనకు పనికిరారన్న రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి కేసులు పెడితే ధైర్యంగా ఎదుర్కోవాలి. నిజాయితీ నిరూపించుకోవాలి. కానీ నిగగ్గదీస్తున్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాళ్లు విసరుతూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షలకు రావాలని సవాల్ చేస్తున్నారు. సిఎం రేవంత్‌ను లై డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ చేయడం ఆయన అసహనాన్ని తెలియచేస్తోంది. కుంభకోణం లేదు..లంబకోసం లేదు..లొట్టపీసు కేసు అంటూ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పదేళ్లపాటు దర్జాగా పాలన సాగించి, దగా చేసిన నేతలు ఇవాళ సవాళ్లు విసరుతున్నారు. సవాళ్లు విసిరితే ఇక చట్టాలు ఎందుకు..? కోర్టులు ఎందుకో చెప్పాలి. ఫార్ములా కార్ రేసులో తప్పు చేయలేదని అంటున్నారు. తప్పు చేయకపోతే...నేరుగా 55 కోట్లు ఎందుకు తరలించారన్నదానికి సమాధానం చెప్పాలి. నీ ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు విడుదల చేసే అధికారం ఎవరిచ్చారన్నది చెప్పాలి. విచారణకు హాజరు కావడానికి మందీ మార్బలాన్ని వెనకేసుకుని రావడం ఎక్కడి ప్రజాస్వామ్యమో చెప్పాలి. కెటిఆర్ విచారణకు వెళుతున్నారా లేక ..ఏదైనా విజయయాత్రకు వెళుతున్నారా చెప్పాలి. చేసిన తప్పులకు ప్రజాకోర్టులో ప్రజలు ఇప్పటికే శిక్షించారు. కెటిఆర్ విచారణకు వస్తుంటే దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించాల్సి వచ్చింది. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో

ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇంత జరిగినా కెటిఆర్‌కు తాను చేసిన తప్పేంటో తెలియడం లేదని అనుకుంటే ఎలా. తప్పు చేయలేదని నటించినంత మాత్రాన తప్పులు ఒప్పులు కావు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అంటున్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో మంచిదని చెబుతున్నారు. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ వచ్చి నగరాన్ని కీర్తించారట. హైదరాబాద్ నగర బ్రాండ్ నాకు ముఖ్యం. పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది..? మనీ లాండరింగ్ ఎక్కడిది..?. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి పైసాకి లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది అంటూ వితండవదం చేస్తున్నారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని చేస్తున్న వాదన ఆయన అమాయకత్వాన్ని చాటుతోంది. ఆయన ఇన్నాళ్లూ ఎలాంటి జ్ఞానం లేకుండా మంత్రిగా వెలగబెట్టారని అర్థం అవుతోంది. జగన్ కూడా ఎపిలో కూటమి విఫలం అయ్యిందని విమర్శలు మొదలు పెట్టారు. అప్పులు చేసి ఏం చేశారో చెబితే బాగుండేది. కానీ అలాకాకుండా అధికారం కోసం ఇప్పటి నుంచే తనవంతుగా ఎదురుదాడి యత్నాలకు శ్రీకారం చుట్టారు. రాజకీయ అవినీతిని విచారించేందుకు లోక్‌పాల్ లాంటి సంస్థలే శరణ్యం. ఈ దిశగా అడుగులు పడాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.

## అహ్మదబాద్-లండన్ విమానంలో సాంకేతికి సమస్యలు

న్యూడిల్లీ,జూన్ 17: దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో వరుస ఘటనలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ సంస్థకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం ఇటీవల లండన్ వెళ్తుండగా అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఘటన మరవకముందే.. మరిన్ని విమానాల్లో సాంకేతిక లోపాలు బయటపడటం కలవరపెడుతోంది. తాజాగా అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన మరో విమానంలోనూ సాంకేతిక సమస్య ఎదురైంది. టేకాఫ్‌కు ముందే సమస్యను గుర్తించడంతో ఈ సర్వీసును రద్దు చేశారు.

ఎయిరిండియా ఏఐ-159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం మంగళవారం మధ్యాహ్నం 1.10 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరాల్సి ఉంది. ఈ క్రమంలోనే విమానంలో తనిఖీలు చేస్తుండగా.. సాంకేతిక సమస్యను గుర్తించారు. దీంతో టేకాఫ్ నిలిపివేసి సర్వీసును రద్దు చేశారు. గత వారం నాటి విమాన ప్రమాదం తర్వాత లండన్‌కు వెళ్లాల్సిన తొలి షెడ్యూల్డ్ విమానం ఇదే కావడం గమనార్హం.

జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఏఐ 171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం క్షణాల వ్యవధిలోనే కుప్పకూలి దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒకేఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక విమానం నివాస సముదాయంపై పడటంతో మరో 33 మంది మృతి చెందారు. ఈ ఘటన తర్వాత ంఎ171గ ÷÷-లట్ నంబర్‌ను ఎయిరిండియా పక్కనబెట్టింది. దాని స్థానంలో ఏఐ 159 నంబరును వినియోగించింది. ఇప్పుడదే సిరీస్ విమానంలో సాంకేతిక సమస్య ఎదురైంది. మరోవైపు, ఈ ఘటన తర్వాత పలు ఎయిరిండియా విమానాల్లో సాంకేతిక లోపాలు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ముంబయి వెళ్తున్న ఏఐ 180 విమానంలో సమస్య రావడంతో దాన్ని కోల్‌కతాలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులను దించేసి తనిఖీలు చేపట్టారు.

## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి : మోడీ

న్యూఢిల్లీ,జూన్ 17:యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్నప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.

# పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తత

దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సి ఉంటుంది. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి-2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియాగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు,

ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలు కూడా వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ÷టైర్‌జెట్లను మోహరిస్తోంది. అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి' అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. 'నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళు న్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఇకపోతే ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలు భూగర్భం లో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి. ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతం శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాలు చేసి నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

## ఇండిగో విమానానికి బాంబ్ బెదరింపు

కొచ్చి నుంచి దేశ రాజధాని ఢిల్లీ వెళ్తున్న ఓ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన 6ఇ 2706 విమానం మస్కట్ నుంచి కొచ్చి మీదుగా ఢిల్లీ వెళ్తోంది. అయితే, విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన పైలట్ వెంటనే విమానాన్ని నాగ్‌పూర్‌ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అక్కడ ప్రయాణికులందరినీ కిందకు దింపి.. తనిఖీలు నిర్వహించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదని నాగ్‌పూర్ డీసీపీ లోహిత్ మతాని తెలిపారు.

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై ఫీవర్

నిజామాబాద్,జూన్17: బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు ఆధారంగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బహుశా జూలైలో స్థానిక ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు వస్తున్నాయి. 42శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇవిప్రకటించి చిత్తశుద్ధి చాటుకోవాలని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే ఊరుకోమని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఇకపోతే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఫుట్‌బాల్ ఆడుతామని కెటిఆర్ ప్రకటించారు. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటి లోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్‌ఉందని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు.మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయ తీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాలనాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తున్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తున్నారు. పెళ్లిళ్లు, పేరంటాల సందర్భంగా

గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది. వాడు సర్పంచ్‌కు పోటీ చేస్తున్నాడనే కామెంట్స్ కూడా బాగానే వినిపించాయి.

# ఈనెల 22న జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశం ను జయప్రదం చేయండి ..





**కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో**

**మేకల మల్లిబాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (అక్షరంన్యూస్)**

ఈనెల 22 ఆదివారం నాడు ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సమావేశం ఖమ్మం బైపాస్ రోడ్ రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో కురుమ యాదవుల సమస్యలపై భవిష్యత్తు ప్రణాళికను అనుసరించి సన్నాహక సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి జిల్లాలోని సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, యాదవ కురుమ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ప్రముఖ సామాజికవేత్త లిక్కి కృష్ణారావు, గొర్రెల పెంపకం దారుల జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా మహిళా నాయకురాలు కనక బండి విజయలక్ష్మి ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈనెల 22 న ఖమ్మం బైపాస్ రోడ్ లోని రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశము యొక్క కరపత్రాల ఆవిష్కరణ జరిగింది.

ఆవిష్కరణ అనంతరం మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు వక్తలు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కురుమ యాదవులు కీలక పాత్ర వహించారని, అయినా రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదని తెలంగాణలో బీసీలలో అధిక శాతం ఉన్న యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకుంటున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, కురుమ యాదవులకు ప్రాధాన్యత కల్పించేవారని, అంతేకాకుండా కురుమ యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం పాడివృత్తిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులు కల్పించాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ పరిధిలోని కురుమ యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, %చీజణజ, ా=ఞూ% స్కీములను పునరుద్ధరించి రుణం పెంచాలని, తదితర డిమాండ్లతో భవిష్యత్తులో ప్రభుత్వాలను అడిగే క్రమంలో భవిష్యత్ ప్రణాళికను అనుసరించి జరిగే సమావేశం లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్లు మల్లె బోయిన శ్రీనివాస్, గూదే భద్రయ్య, జొన్న బోయిన పాపయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ మారుతి ఎట్టయ్య, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, సంఘాల అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య, మల్లె బోయిన ఉపేందర్ బట్ట కోటేశ్వరరావు, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్ తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు వాకదాని కోటేశ్వరరావు కాలువ నరసింహారావు, పెద్ది బోయిన నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్ కు కోచింగ్

**బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-17(అక్షరం న్యూస్)**

బీసీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్-2026 పరీక్షలకు వచ్చే నెల 25 నుంచి 2026 ఏప్రిల్ 30 వరకు 150 మంది బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి తెలిపారు.అర్హులైన అభ్యర్థులు జూన్ 16 నుంచి జులై 8 వరకు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. హైదరాబాద్‌లోని సైదాబాద్ కాలనీలో బీసీ స్టడీసర్కిల్‌లో శిక్షణ ఉంటుందని, ప్రవేశం పొందిన వారికి వసతి, రవాణా కోసం నెలకు రూ.5,000 స్టైపెండ్ ఇస్తామని తెలిపారు. వంద మంది అభ్యర్థులను వచ్చే నెల 12న నిర్వహించే ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని అన్నారు. మరో యాభై సీట్లను గతంలో సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారితో భర్తీ చేస్తామని, ఆయా అభ్యర్థులు నేరుగా స్టడీసర్కిల్ ఆఫీస్?లో సంప్రదించాలని అన్నారు. ఈ అవకాశాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 040-24071178 నంబర్లో సంప్రదించాలని తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ తనదైన ప్రత్యేకతను చాటారు..

**తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : జిల్లా కలెక్టర్ గా సుమారు ఏడాది కాలం పాటు విధులు నిర్వర్తించిన ముజమ్మిల్ ఖాన్ పాలనలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ముజమ్మిల్ ఖాన్ ను ఖమ్మంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డి మంగళవారం కలిసి ఆయన సేవలను కొనియాడుతూ బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి బదిలీ అయ్యేంత వరకు నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెంలో నూతన నవోదయ విద్యాలయం ఏర్పాటు - మాజీ ఎంపీ నామ

## బీఆర్ఎస్ పార్టీ చేసిన కృషి ఫలితమే నూతన నవోదయ విద్యాలయాలు మంజూరు ..మాజీ ఎంపీ నామ

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్/ఖమ్మం: తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరవడం బీఆర్ఎస్ పార్టీ సాగించిన నిరంతర కృషికి ఫలితమని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మీడియాకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఈ విద్యాసంస్థలు స్థాపించబోతున్నాయని, ఈ ఏడాది జూలై 14 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని సంబంధిత శాఖ అధికారులు వెల్లడించారన్నారు. వీటితో రాష్ట్రంలో జవహర్ నవోదయ విద్యాలయాల మొత్తం సంఖ్య 16కి చేరిందని తెలిపారు. తెలంగాణ నూతన జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా కొత్త నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభలో బీఆర్ఎస్ తరఫున గట్టిగా డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం వంటి వెనుకబడిన జిల్లాల్లో ఈ పాఠశాలలు ఏర్పాటు కావాలని పార్లమెంటు వేదికగా మాట్లాడటమే కాకుండా, పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ విషయంలో కేంద్రానికి లేఖలు రాసినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి 21 నవోదయలు అవసరమన్నా, కేవలం 7 మాత్రమే మంజూరు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నవోదయ విద్యాలయాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించేందుకు దోహద పడతాయన్నారు. గ్రామీణ యువతకు సువర్ణ అవకాశం లాంటి ఈ పాఠశాలలు వారికి నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తాయని నామ అన్నారు. ఈ



విద్యా సంస్థలు కేవలం విద్యను అందించడంలోనే కాదు, గ్రామీణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ యువతకు మెరుగైన భవిష్యత్తు దిశగా దారి వేసేలా అవుతుందని, వారి ప్రతిభను దేశస్థాయిలో వెలుగులోకి తీసుకొచ్చేలా చేస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ఈ విద్యాలయాలు, నాణ్యమైన ఉచిత విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తూ, వెనుకబడిన వర్గాలకు ఇది ఒక సువర్ణావకాశంగా నిలుస్తుందని నామ పేర్కొన్నారు.

# మాంసం విక్రయదారులు నిబంధనలు పాటించాలి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-17(అక్షరం న్యూస్)**

మాంసం విక్రయదారులు నిబంధనలను పాటించాలని ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మండల మాంస విక్రయదారులకు సూచించారు. మంగళవారం

ముస్తాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం లో గ్రామంలోని మటన్ షాప్ యజమానులతో ముస్తాబాద్ పంచాయతీ కార్యదర్శి సమావేశం ఏర్పాటు చేశారు, ఖచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి అని, మేకలు గొర్రెలను సంబంధిత వెటర్నరీ అధికారులచే ధృవీకరణ చేసిన తర్వాతనే అమ్మాలని తెలిపారు, రోడ్డుపైన కాకుండా సె%శీ%టర్ల లోనే మటన్ అమ్మకాలు జరుపుకోవాలని, సూచించారు షాప్ ముందు పరిశుభ్రత పాటించాలని, నిబంధనలు పాటించని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేయడం తగదు

ఓదెల/ పెద్దపల్లి జూన్ 17 (అక్షరం న్యూస్) రాష్ట్రంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూడలేక కొంతమంది నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు తగలబెట్టడం బాధాకరమని ఇలాంటి దుష్చర్లకు పాల్పడడం తగదని ఇలాంటి వ్యక్తులు చేసిన పనికి నిరసనగా కడిగిన ముత్యం లాంటి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కొలనూరు గ్రామంలో పాలాభిషేకం నిర్వహించారుఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూబిఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చెప్పారు.

కేటీఆర్ ను ఏసీబీ ప్రశ్నించడం చట్టపరమైన పనిగా గుర్తించాలని గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీలపై ఎన్ని కేసులు పెట్టినారో ఆత్మ విమర్శన చేసుకోవాలని ఈ సందర్భంగా హితువు పలికారు. రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు ముందుకు సాగడంతో ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారురాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ స్థానిక నాయకులతో కలిసి పాలభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల శివశంకర్, వెలుపుల కిష్టస్వామి, కర్కా మోహన్ రెడ్డి, కర్రే లక్ష్మారెడ్డి, గోపు కోమల్ రెడ్డి, కర్కా భాస్కర్, అంబుల శంకర్, మకోటి లక్షమయ్య, గంట లక్షమయ్య, దేవుడి రాజిరెడ్డి, గాజుల వెంకటేష్,



# ఏళ్ళు గడుస్తున్న ముందుకు సాగని ఫుడ్ ప్రాసెసింగ్ జోన్

**- శిలాఫలకాలకే పరిమితం..**

**-ఆశ,నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్న నిరుద్యోగ యువత....**

**బెల్లంపల్లి ,జూన్ 17(అక్షరం న్యూస్)**

అంగట్లో అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్న చందంగా మారింది బెల్లంపల్లి భవితవ్యం. ఎన్ని ప్రభుత్వాలు మారిన కొత్త పరిశ్రమలు, బొగ్గు ఆధారిత,ప్రత్యామ్నాయ పరిశ్రమల ఏర్పాటు కల గానే మిగిలింది. దీంతో ఉన్నత చదువులు చదివిన యువత పట్టణాలకు వలస బాట వాడుతున్నారు.బెల్లంపల్లి నియోజకవర్గం లో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిం వెచ్చించి భూదకలాన్ సర్వేనెంబర్ 170 లో 354 ఎకరాలస్థలంలో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ కు రెండేళ్ల క్రితమే శ్రీకారం చుట్టారు. అప్పటి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సమక్షంలో ఐటీ పరిశ్రమలు మున్సిపల్ శాఖ మాత్యులుగా ఉన్న కేటీఆర్ శంకుస్థాపన





స్వీకారమహొూత్సవానికి హాజరయ్యారు. ఉద్యోగఅవకాశాలను మెరుగుపరిచేందుకు సంబంధిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను నెలకొల్పడమే లక్ష్యంగా రూ.50 కోట్లు వెచ్చించి కేంద్ర ప్రభుత్వ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద మంజూరైన 50 కోట్లరూపాయలతో మౌలికసదుపాయాల కల్పనకు గాను విశాలమైన రోడ్లు, సెంట్రల్ లైటింగ్, కాలువలు తోపాటు సబ్ స్టేషన్ ను సైతం ఏర్పాటు చేయగా నేటికీ అలంకారప్రాయంగానే ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పడి రెండేళ్ల కాలం గడిచినప్పటికీ ఇప్పటివరకు ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో ఒక్క పరిశ్రమలు కూడా సంబంధిత పాలకులు ఏర్పాటు చేయకపోవడంతో నిరుద్యోగ యువత సమీప పట్టణాలైనా మంచిర్యాల,గోదావరిఖని, కరీంన




గర్, వరంగల్, హైదరాబాదు లాంటి నగరాలకు వలస బాట పట్టడం నిత్యకృతంగా మారింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం గడిచిన నేటి వరకు ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో ఒక్క పరిశ్రమను కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని పలువురు పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారి మద్యం ప్రియులతో రాత్రి వేళల్లో అలరారుతుందనడంలో అతిశయోక్తి కాదు. ప్రభుత్వం సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఉపయోగంలోకి వచ్చినట్లయితే పరిశ్రమలు ఏర్పడి స్థానికంగా ఉన్న యువతతో పాటు నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న మండలాలలోని వేలాది గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అనడంలో సందేహం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవ తీసుకొని ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో పరిశ్రమల ఏర్పాటుకు నడుం బిగించినట్లయితే స్థానికంగా ఉన్న యువత పెడదారిన పడకుండా ఉద్యోగ అవకాశాలను పొంది భవిష్యత్తును బంగారుమయంగా చేసుకుంటారని పలువురు పట్టణ వాసులు ఆశిస్తున్నారు. పట్టణ అభివృద్ధికి కీలకంగా మారే ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే పరిశ్రమలను త్వరితగతిన ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బీజేపీ కార్యకర్త కుటుంబం కు ఆర్థిక సహాయం అందజేత

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -17(అక్షరం న్యూస్ )**

అకాల మరణం పొందిన పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి బీజేపీ నాయకులు .అందరూ కలిసి తమ వంతుగా రూ.25 వేల రూపాయలు అర్థిక సహాయం.కింటల్ పావు బియ్యం కుటుంబ సభ్యులకు అందచేశారు. ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త గున్నాల రమేష్ గౌడ్ ఇటీవల హఠ న్మరణం చెందడంతో. మండల బీజేపీ కుటుంబ సభ్యులు తమవంతుగా అతని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.25,000 సేకరించారు, నగదు తో పాటు.కింటల్ పావు బియ్యం ను ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మృతుని కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ బీజేపీ మృతుడు రమేష్ అంకిత భావంతో సేవలు అందించాడని, పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయిదన్నారు. బీజేపీ కి రమేష్ లేని లోటు తీరనిదన్నారు. రమేష్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్ , చిట్నేనీ శ్రీనివాసా రావు, బాధ నరేష్, గుండవెనీ తిరుపతి, వరి వెంకటేష్, కోలా కృష్ణా, చికోటీ మహేష్, గున్నాల రమేష్ గౌడ్, ఉరాడి రాజు,గుగ్గిళ్ళ శివా, బాలేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చీకోడ్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..



# కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి.రేణుకా చౌదరి ని ఘనంగా సన్మానించిన... టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు.

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (అక్షరంన్యూస్)**

కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరిని వారి నివాసం నందు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు నాయకత్వంలో వైరా నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెళ్లి శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఇటీవల పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిల్లో వైరా నుండి కట్ల రంగారావు కి అవకాశం శ్రీమతి రేణుకా చౌదరి కల్పించినందుకు కృతజ్ఞతతో పార్టీ శ్రేణులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వైరా కాంగ్రెస్ పార్టీ శ్రేణులని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కట్ల రంగారావు గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాల్లో పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అటువంటి వ్యక్తికి నా ద్వారా పార్టీలో అవకాశం కల్పించడం మంచి శుభ సూచకమని పార్టీలో కష్టపడ్డ వారికి ఎవరికైనా గుర్తింపు లభిస్తుందని వారి పేర్కొన్నారు. రేణుక చౌదరి ని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, కట్ల సంతోష్, సయ్యద్ అన్వర్ పాషా, గుత్తికొండ వీరబాబు రేచర్ల పుల్లయ్య , పాణెం. భాస్కర్, గుడిమల్ల రత్తయ్య, యామాల భాస్కర్, షేక్ రసూల్, నల్లమల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి








**కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని**

**చిన్నారులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ**

**పాల్వంచ జూన్ 17 (అక్షరం న్యూస్)**

పాత పాల్వంచలోని మండల ప్రాథమిక పాఠశాలల లోని అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాట %–% అంగన్వాడి బాట" కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దబడి జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ, త్రాగునీటి , మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.పిల్లలకు అవసరమైన ఆహారం, విద్య, ఆటపాటల వాతావరణం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అన్నింటిని సమగ్రమైన విధంగా అందిస్తున్నారు అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అనుభవజ్ఞులైన టీచర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, వారు చిన్నారుల మానసిక, భౌతిక అభివృద్ధికి తగిన తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు.తల్లిదండ్రులందరు చిన్నారులను ఖరీదైన ప్రైవేటు పాఠశాలలలో చేర్పించి ఆర్థిక భారాన్ని మోసుకోవడం అవసరం లేదు అని,అంగన్వాడీ కేంద్రాల్లోనే ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉంది. ముందు అంగన్వాడీలలో చేర్పించి, తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. ఇవే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయి" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మహిళా శిశు, వయోవృత్తుల మరియు దివ్యంగుల శాఖ అధికారి స్వర్ణలత లేని నా, ఐసిడిఎస్ పిడి ,సిడిపిఓ సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, పిల్లల,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి.

**యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.**

**జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం లో**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**పాల్వంచ జూన్ 17 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్ పి రోహిత్ రాజు తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**మాదకద్రవ్యాలు వినియోగించిన, రవాణా చేసిన పిడి యాక్టర్ నమోదు చేస్తాం.: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**




మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా రవాణా చేసిన పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 3,500 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాకు ఒరిస్సా నుండి వయా సీలేరు ద్వారా అటవీ ప్రాంతం నుండి గంజాయి రవాణా నియంత్రించేందుకు భద్రాచలం చెక్ పోస్ట్ ద్వారా 24 గంటల పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి గంజాయి రవాణా ను అడ్డుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మాదకద్రవ్యాలు గుర్తించేందుకు రెండు నార్కోటిక్ డాగ్ లను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. దానికి గాను రాష్ట్రస్థాయిలో అవార్డు కూడా అందుకున్నామన్నారు. ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. మాదకద్రవ్య ల వినియోగం పట్ల విద్యార్థులకు మరియు యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వాటి వినియోగం వల్ల పడే శిక్షల గురించి తెలపాలని అధికారులకు సూచించారు. పాఠశాల లో పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగాన్ని అడ్డుకునేందుకు డ్రగ్ టెస్టింగ్ కిట్లను కూడా అందుబాటులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలంలో డి ఎడిక్షన్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకువచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో భద్రాచలం ఏ.ఎస్.పి విక్రాంత్ సింగ్, ఎక్సైజ్ సూపర్ టెంట్ జానయ్య, ఇల్లందు డి ఎస్పీ రమణమూర్తి, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అడవిలింగాలలో ఘనంగా బోనాలపండగ వేడుకలు

**వర్షాలు సమృద్ధిగా కురిపించాలని శివస త్తుల పూనకాలు**



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 17/ అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి మండ లంలోని అ డవి లింగాలగ్రామంలోమంగళవారం గ్రామ దేవతలకు గ్రామస్తులుఘనంగా బోనాలు నిర్వహించారుఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఉదయాన్నే తలంటుస్నానం చే సిముస్తాబై ఇంటిముందుకల్లాపిజల్లి ఇంటి ముందుముగ్గులువేసి యువతులు మహి ళలు నూతన వస్త్రాలను ధరించి తమ ఇళ్ల నుండి అందంగా అలంకరించిన బోనాలను ఎత్తుకొని భాజభజంత్రీలు శివసత్తుల నృ త్యాల మధ్య బులక్ష్మమ్మ అమ్మవార్ల ఆల యాలవరకుఊరేగింపుగా వెళ్లారు అనంత రం అమ్మవార్ల ఆలయాల చుట్టూఐదు మా ర్లు ప్రదక్షిణ నిర్వహించి నైవేద్యాలు సమ ర్పించారు అనంతరంపలువురు గ్రామ పెద్ద లు మాట్లాడుతూవర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు ప్రతి సంవత్సరం జూన్ నెలలోఅమ్మవార్లకు బో నాలు తీయడం ఆనవాయితీగా వస్తుంద ని తెలిపారు ఈకార్యక్రమంలో గ్రామ పెద్ద లు యువకులు మహిళలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల కోసం కరపత్రాల పంపిణీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 17:**

మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయులు గ్రామంలో మంగళవారం జరుగుతున్న గ్రామ మహిళా సమాఖ్య సమావేశంలోని మహిళలు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్య లభిస్తుందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తు ఉపాధ్యాయులు, మహిళ సమాఖ్య సభ్యులు గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్య క్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయుడు కె.నర్సింహులు, ఉపాధ్యాయులు డి.సత్యప్రకాష్, వెలిశాల లావణ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కన్వీనర్ గా గడ్డం శ్యాం కుమార్ నియామకం

**ఓదెల/పెద్దపల్లి జూన్17(అక్షరం న్యూస్)**



కేటీఆర్ సేన మండల సోషల్ మీడియా కన్వీనర్ గా గడ్డం శ్యాం కుమార్ ను నియమిస్తున్నట్లు కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీకాంత్ గౌడ్ తెలిపారు అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగాఈ సందర్భంగా గడ్డం శ్యాం కుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు ఓదెల మండలం సోషల్ మీడియా కన్వీనర్ గా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ కి మరియు రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ అన్న కి కృతజ్ఞతలు తెలిపారు అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికపుడు నిలధిస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ తీరును ప్రజల్లో ఎండగడ్తమన్నారు పెద్దపల్లి జిల్లాలోని కేటీఆర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింపజేస్తామన్నారు పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీఆర్ సేన పనిచేస్తుందని గడ్డం శ్యాంకుమార్ తెలిపారు

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు చిత్రపటాలకు పాలాభిషేకం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (అక్షరంన్యూస్)**

ఖమ్మం కాంగ్రెస్ నాయకులు నారాల నరేష్ మోహన్ నాయుడు , బొమ్మ ఉదయ్ ఆధ్వర్యంలో ,తెలంగాణ రాష్ట్రం లో రైతులకు పెట్టుబడి సాయం అందచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియచేస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కార్యకర్తలు , రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మార్కెట్ కమిటీ చైర్మెన్ వైస్ చైర్మెన్ యర్రగర్ల హనుమంతరావు , తల్లాడ రమేష్ ,
జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి , మిక్కిలినేని నరేంద్ర చౌదరి ,అష్రీఫ్ ,లతీఫ్
నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , ఆటో యూనియన్ జిల్లా నాయకులు పాల్వంచ కృష్ణ , వెన్న పండు , కాంపటి వెంకన్న, బాలిని శ్రీను సాధే శంకర్, కుక్కల మహేష్ , ఐఎన్ టియుసి ఉపాధ్యక్షులు ఫజల్, కోటేష్ నాయక్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్వరూప రాణి , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా వానాకాలం-2025 రైతుల ఖాతాల్లో జమ.. జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (అక్షరంన్యూస్)

రైతు భరోసా వానాకాలం 2025 లో భాగంగా రైతుల ఖాతాల్లో సోమవారం నుండి నేరుగా జమచేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమచేయనున్నట్లు వ్యవసాయ అధికారి అన్నారు.సోమవారం మొదటి రోజున 2 లక్షల 13 వేల 932 మంది రైతులకు 123 కోట్ల 38 లక్షల 40 వేల 175 రూపాయలు, రెండో రోజు మంగళవారం 3 ఎకరాల వరకు భూమి గల 46 వేల 859 మంది రైతులకు మొత్తం 70 కోట్ల 6 లక్షల 57 వేల 468 రూపాయలను, ఇప్పటివరకు 2 లక్షల 60 వేల 791 మంది రైతులకు 193 కోట్ల 44 లక్షల 97 వేల 643 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమచేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.5 జూన్, 2025 నాటికి పట్టాదారు పాస్ పుస్తకం పొందిన, డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) ఫెయిల్ అయిన రైతు సోదరులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి, ఖాతా నెంబర్ ను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జూనియర్ కళశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



మద్నూర్ / జూన్ 18 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా బాన్సువాడ కేంద్రంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ప్రిన్సిపాల్ అసద్ ఫారుక్ పంపిణి చేశారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినియులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవటానికి ముందంజ వేయడం జరుగుతుంది. ప్రత్యక బాలికలకు ఇంటర్ కాలేజీ ఉండటం తో ఆయా నియోజక వర్గాలు ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నుండి విద్యార్థినియులు చదవటానికి అడ్మిషన్లు పొందటం జరుగుతుంది. అనుభవం కలిగిన సంబంధిత లెక్చరర్లు ఉండటం తో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రవేటు కంటే నాణ్యమైన విద్యా తో పాటు పోటీతత్వ పరీక్షలకు విద్యార్థిన్నిలను తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. కళాశాల ప్రాంగణం ఇక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటం తో విద్యార్థినియులు మంచిగా చదివి ఉన్నత మార్కులు సాధించడం జరుగుతుందని తెలిపారు. బాలికలకు హాస్టల్ వసతి కలిగి ఉన్నదని తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం ఉన్నదని తెలిపారు. బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కింద ఇవ్వబడిన సబ్జెక్టు గ్రూప్స్ ఈ విధంగా ఉన్నాయి. 1) ఎంపిసి, 2) బైపీసీ, 3) సి.ఈ.సి, 4) హెచ్.ఈ.సి, కోర్సులు. ఒకేషనల్ కోర్సులు 1) ఎం. పి. హెచ్. డబ్ల్యూ. (బాలికల)కు, 2) కంప్యూటర్ సైన్స్, 3) ల్యాబ్ టెక్నిషియాన్ ( ఎం. యల్. టి), కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి కలిగిన 10 వ తరగతి ఉతిర్ణులైన విద్యార్థినియులు అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. విద్యార్థిన్నిలకు పాఠ్య పుస్తకాల పంపిణి లో కళాశాల లెక్చరర్ల బృందం సభ్యులు, విద్యార్థినియులు పాల్గొన్నారు.

## శబరిమల అయ్యప్పను దర్శించుకున్న ఎమ్మెల్యే



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్17/ అక్షరంన్యూస్:కేరళరాష్ట్రంలోని శబరి మ ల బంగారు కోవెలలో కొలువైవున్న కలయు గ దైవం ధర్మశాస్త శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ని మంగళవారం తెల్లవారు జామున ఎల్లా రెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తన తనయుడు కార్తీక్ రావుతో కలిసి దర్శించు కున్నారు దర్శనానికి ఆయన దాదాపు 7కి లోమీటర్ల చిన్నపాదం కొండపై కాలినడకతో వెళ్లి దర్శించుకున్నారుకేరళ ట్రావెన్ కోర్ సంస్థానం అధికారులు ప్రోటో కాల్ ప్ర కారం ఆయన దర్శనం కల్పించారు. సోమవారం రాత్రి శబరిమల కొండకు కాలినడకన చేరు కున్నఎమ్మెల్యేరాత్రిస్వామినిఒకసారి దర్శిం చుకొని మళ్ళీ సుప్రభాత సేవలో అయ్యప్ప ను దర్శించుకున్నారు అక్కడి నుండిమళ్ళీ కాలినడకనే కొండ దిగి అయ్యప్ప స్వామి పెరిగినప్రాంతంఅయినపండాలని రాజ్యా నికి వెళ్లిఅక్కడినుండి హైదరాబాద్ కుతిరు గు ప్రయాణం అయ్యారు.

# స్థానిక ఎన్నికల సాంకేతాలతో ఆశా వహుల సందడి






రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-12(అక్షరం న్యూస్)

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న సంకేతాలతో అ?ధికారయంత్రాంగం, పోటీ చేయాలనుకునే ఆశావహులు అప్రమత్తమయ్యారు

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో రాజకీయవర్గాల్లో ఒక్కసారిగా సందడి మొదలైంది. బీసీ రిజర్వేషన్ల విషయాన్ని ప్రభు త్వం తేల్చితే షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం ఏ సమయంలోనైనా షెడ్యూల్ విడుదలచేసే అవకాశం ఉండటంతో అధికారులు సైతం సిద్ధంగా ఉన్నారు.

గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు పాలకవర్గాల గడు వు ముగిశాక సకాలంలో ఎన్నికలు నిర్వహించలేకపోవడంతో ప్రస్తుతం అవన్నీ ప్రత్యేకాధికారు ల పాలనలో కొనసాగుతున్నాయి. పాలకవర్గా లు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు, వాటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం జతచేయాల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో పల్లెలు, పట్టణాల్లో ఎక్కడి పనులక్కడే నిలిచిపోవడంతోపాటు పాలన గాడితప్పింది.. .రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో దాన్ని తక్షణం అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంఘాలు, ప్రతిపక్ష బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. దీంతో ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం సర్వత్రా ఆసక్తికరంగా మారింది

వార్డు మొదలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం వరకు ఏ స్థానం, ఏ కేటగిరీకి కేటాయిస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం అధికారిక రిజర్వేషన్లు 50శాతానికి మించి ఉండడానికి ఆస్కారం లేకపోవడంతో, తాజా

కులగణన నివేదిక ప్రకారం రిజర్వేషన్ల అమలులో భాగంగా బీసీలకు తమ పార్టీ నుంచి 42శాతం సీట్లు కేటాయిస్తామని, జనరల్ స్థానాల్లో బీసీలకు ప్రాధాన్యం పెంచుతామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారుఈ విషయంపై క్షేత్రస్థాయి నాయకుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది

### గతం లో..

స్థానిక సంస్థలకు 2019లో జరిగిన ఎన్నికల్లో ఎస్టీలకు 7శాతం, ఎస్సీలకు 15శాతం, బీసీలకు 25శాతం, మహిళలకు అన్ని కేటగిరీల్లో 50శాతం రిజర్వేషన్లు కేటాయించారు. జడ్పీటీసీ స్థానాలకు, ఎంపీపీ పదవులకు పంచాయతీరాజ్ కమిషనర్ స్థాయిలో జిల్లాల వారీగా కోటాను ఖరారు చేస్తే, జిల్లాల్లో కలెక్టర్ల నేతృత్వంలో ఆ కోటా ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు అనుగుణంగా సీట్లను కేటాయించారు. ఎంపీటీసీ స్థానాలకు, సర్పంచ్ పదవులకు కలెక్టర్ల స్థాయిలో మండలాల వారీగా కోటా ఖరారు చేసి, ఆర్డీవోల నేతృత్వంలో ఆయా మండలాల్లో సీట్లను కేటాయించారు

ఈసారి రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి తుది నిర్ణయం తీసుకున్నా మొత్తం రిజర్వేషన్ల కోటా 50శాతానికి మించకుండా నిబంధనలు రూపొందిస్తారని, ఆమేరకు కోటా ఖరారు, సీట్ల కేటాయింపు గతం మాదిరిగానే చేపడతారా? లేక కోటా ఖరారు, కేటాయింపులపై మార్పులు, చేర్పులు తీసుకుంటారా? అనే విషయం తేలాల్సి ఉంది. ఈ వారంలోనే అన్ని అంశాలపై స్పష్టత వస్తుందని, వారంలోపే రిజర్వేషన్లపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ, అధికారవర్గాల్లో చర్చ సాగుతోంది. ఇప్పటికే గ్రామాల్లో, మండలాల్లో సర్పంచులుగా, ఎంపీటీసీ సభ్యులుగాజడ్పీటీసీ, ఎంపీపీ పదవులపై ఆశలు పెంచుకున్న స్థానిక నాయకులు రిజర్వేషన్లు వారికి అనుకూలంగా వస్తే కదనరంగంలోకి దూకేందుకు అన్నిరకాలుగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు

### ముందుగా పరిషత్ లు

.ముందుగా పరిషత్‌లకు, తదుపరి పక్షం రోజుల వ్యవధిలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ముందుగా ఏ ఎన్నికలు నిర్వహించినా, ఫలితాలు ప్రకటించకుండా కోడ్ కొనసాగిస్తూ, ఎన్నికలు ముగించాలని, గ్రామాల్లో ఘర్షణలకు ఆస్కారం లేకుండా చూడడంతో పాటు, పాలనాపర ఇబ్బందులను అధిగమించవచ్చనేది ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాల ఆలోచనగా అధికారులు చెబుతున్నారు.ఈసారి అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో ఫలితాలు తారుమారు అవుతాయని భావిస్తున్నారు. ఎన్నికల సందడి కూడా మొదలైన నేపథ్యంలో పార్టీలు స్థానిక ఎన్నికల వైపు దృష్టి పెట్టాయి.

### రాజన్న సిరిసిల్ల జిల్లాలో

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్తగా ఏర్పడిన ఐదు గ్రామ పంచాయతీలతో కలిపి ప్రస్తుతం 260 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా, 252 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 56 స్థానాలు, ఎస్సీలకు 51, ఎస్టీలకు 30, జనరల్ స్థానాలు 115 రిజర్వ్ చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

# సాఫీగా జరుగుతున్న 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ





- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్
- 3 లక్షల 3 వేల 596 మంది రేషన్ కార్డులకు అందిన మూడు నెలల రేషన్..
- జూన్ 30 వరకు రేషన్ షాపులలో రేషన్ బియ్యం పంపిణీ..
- ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను తనిఖీ చేసిన డిసిఎస్ఓ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (అక్షరంన్యూస్)

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూలి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెలలో 3 నెలల రేషన్ ను రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, దీని కోసం మన జిల్లాకు 21 వేల 915 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం స్టాక్ వచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 4 లక్షల 15 వేల 904 రేషన్ కార్డులకు ఇప్పటి వరకు 3 లక్షల 3 వేల 596 రేషన్ కార్డులకు రేషన్ షాప్ ల నుంచి మూడు నెలల రేషన్ అందిందని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బియ్యం రవాణా జరగకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో, ఆర్డిఓ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు చేపట్టిన తనిఖీలలో భాగంగా ఖమ్మం అర్బన్, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకు 5 అక్రమ బియ్యం రవాణాదారులపై 6ఏ కేసులు నమోదు చేసి 7 లక్షల 29 వేల రూపాయల విలువ గల 213 క్వింటాళ్ల సన్న బియ్యంతో పాటు 12 లక్షల 50 వేల రూపాయల విలువ గల 3 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం సక్రమంగా అందించాలని, జూన్ 30 వరకు అన్ని రేషన్ షాపులు తెరిచి ఉంచి బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారులు తప్పని సరిగా తమ రేషన్ తీసుకుని వెళ్లి సన్నబియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం బయట అమ్మితే రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని, అలాగే కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.

# పదవి విరమణ చేసిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-17(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం కొండాపూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన స్వర్గం రాధా కృష్ణ ను ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు.విధి నిర్వహణలో భాగంగా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో ఉపాధ్యాయుడి గా పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు.పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతార ని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రవీందర్ రెడ్డి టి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా ప్రగతి కొనసాగించాలి ...







## ● ముజమ్మిల్ ఖాన్

**• ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు..**

**• ప్రజలకు మన సంతోషాన్ని పంచాలి, వారిపై మన అసంతృప్తి ప్రదర్శించొద్దు..**

**• బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహణ..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ అంశాలలో ఖమ్మం జిల్లా కొనసాగిస్తున్న విజయగాథను కొనసాగించాలని బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా బదిలీపై వెళ్తున కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా అధికారుల బృందం నిర్వహించారు. కలెక్టరేట్ కు చేరుకున్న ముజమ్మిల్ ఖాన్ కు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్.సి.సి. కెడేట్స్, ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారని, స్నేహపూర్వక వాతావరణంలో అధికారులంతా మంచి బృందంగా ఏర్పడి ప్రజా సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేసేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని అధికారులు వెల్లడించారు. అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి, రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా అధికారులు, పలువురు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో తమకు ఉన్న అనుభవాలను తెలియజేశారు.









### అందరి సహకారంతో జిల్లా అభివృద్ధి:

ఈ సందర్భంగా బదిలీ పై పౌరసరఫరాల శాఖ సంచాలకులుగా వెళ్తున్న లిఖమ్మం జిల్లా కలెక్టర్ గా తన ప్రస్థానాన్ని ముజమ్మిల్ ఖాన్ వివరించారు.లి ఖమ్మం నేల చాలా పవిత్రమైందని, ఇక్కడ పని చేయడంలో చాలా సంతృప్తి లభిస్తుందని, వరదల సమయంలో ఇక్కడి అధికారులు, సిబ్బంది అద్భుతంగా పని చేశారని అన్నారు. ప్రజలకు నేరుగా క్షేత్రస్థాయిలో ఇంటారాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కరించేందుకు తనకు అవకాశం లభించిన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.

హుస్నాబాద్ లో సబ్ కలెక్టర్ గా మొదటిసారి విధులకు చేరిన కొత్తలో ఒక ముసలావిడ తన దగ్గర వచ్చి దరఖాస్తు ఇచ్చి సమస్య పరిష్కారం చేయాలని కోరిందని, తాను ఇటీవలే చేరానని తన పరిధిలో రాదని చెప్పినా కలెక్టర్ కాబట్టి పరిష్కరించాలని ఆ ముసలమ్మ అడిగినప్పుడు ప్రజలకు వ్యవస్థ పట్ల ఉన్న నమ్మకం మొదటిసారి గమనించానని అన్నారు.కలెక్టరేట్ వ్యవస్థ 250 సంవత్సరాల నుండి ఉందని, మనకు వ్యక్తిగతంగా ఎటువంటి గౌరవం, గుర్తింపు ఉండదని, వ్యవస్థకు ఆ గౌరవం లభిస్తుందని అన్నారు. మనం ఉన్నా లేకపోయినా వ్యవస్థ ప్రజల కోసం పని చేయాలని, వ్యక్తిగత కాంట్రిబ్యూషన్ ఒక్కటి రెండు శాతాలు మాత్రమే ఉంటాయని అన్నారు.

మనం న్యాయం ప్రకారం విధులు నిర్వహిస్తే ప్రజల ముఖాలపై కనిపించే సంతోషం నుండి వచ్చే సంతృప్తి ఎక్కడా లభించిందని అన్నారు. శాంతి భద్రతలు సరిగా ఉంటేనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. వరదల సమయంలో కార్యాలయానికి పరిమితం కాకుండా పోలీస్ కమిషనర్ నేరుగా ప్రజలలో వెళ్లి పని చేశారని కలెక్టర్ తెలిపారు.

గత సంవత్సరం భారీ వరదల నేపథ్యంలో వరద సహాయక చర్యలు, సాధారణ పరిస్థితులను పునరావృతం చేయడం వంటి అంశాలలో ఉద్యోగులు సఫలీ కృతులయ్యారని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను విజయవంతంగా సకాలంలో పూర్తి చేయడం కారణంగా వరదల విపత్తుల నుంచి బయటపడ్డామని, భవిష్యత్తులో వరదలు వస్తే ఎలా ఎదుర్కోవాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకున్నామని అన్నారు.

మహిళలు అన్ని ప్రాంతాలు, మతాలు, కులాల వారిగా గత కొన్ని దశాబ్దాలుగా వివక్షకు గురయ్యారని, దానిని నివారించేందుకు మహిళలను బలోపేతం చేసేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 50 శాతం జనాభాను విస్మరిస్తే అభివృద్ధి సాధ్యం కాదని, తన సొంత కుటుంబంలో కూడా మూడవా తరం అద్భుత స్థితిలో ఉందంటే కారణం ఒక మహిళ చదువుకోవడం మాత్రమేనని అన్నారు.

దేశం చాలా మారిందని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు బాధ్యత, పారదర్శకత పెరిగిందని, ప్రజలు నిరంతరం గమనిస్తూ మన పని తీరు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. మనం ఆశించే మార్పు మన నుంచే ప్రారంభం కావాలని అన్నారు.

బాల సదనంలో పిల్లలను మన పిల్లలుగా భావించాలని అన్నారు. అసమానతలను తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. నవ సమాజ నిర్మాణానికి పునాది సంక్షేమ శాఖ ద్వారా వేసే అవకాశం ఉంటుందని, బాల సదనం, అంగన్ వాడి కేంద్రాలకు చేసే పని చాలా సంతృప్తి కలిగించిందని అన్నారు.

మహిళా మార్ట్, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల ల్యాబ్ ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, వరద సహాయక చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన ఇలాంటి అనేక కార్యక్రమాలు విజయ వంతంగా ఖమ్మం జిల్లాలో అమలవు తున్నాయి అంటే దానికి కారణం ఇక్కడ చిత్తశుద్ధితో పనిచేసే అధికారులు, సిబ్బంది ఉండటమేనని అన్నారు.

ఉద్యోగులు ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి రోజూ కొంత సమయం నడవాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విధులతో పాటు తన కుటుంబానికి సమయం కేటాయించాలని అన్నారు.

మనకు ఒక పని ఉంటే అధికారులు ఏ విధంగా స్పందించాలని కోరుకుంటామో అదేవిధంగా మన కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మనం ప్రవర్తించాలని, ఈ అంశాన్ని ఉద్యోగులంతా గుర్తుంచుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ స్థాయిలో సేవలు అందించిన ఖమ్మం జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని, 12 నెలల కాలంలో తనకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ఖమ్మం అభివృద్ధి చెందేందుకు, జిల్లా యంత్రాంగం ఉత్సాహంగా పని చేసేందుకు అధికారులను ఎప్పటికప్పుడు మోటివేట్ చేసేందుకు పదవి విరమణ పోందుతున్న సిబ్బందిను సన్మానిస్తూ ప్రస్థానం కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు.



## క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కోసం మండల స్థాయి ఎంపిక ఎంఈఓ. రమేష్

ఓదెల/ పెద్దపల్లి జూన్ 17 (అక్షరం న్యూస్) ఈనెల 19న మండలంలోని కనగర్తి దాసరి పద్మ అన్నయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో మండల సాయి క్రీడ పాఠశాల ఎంపిక నిర్వహించడం జరుగుతుందని ఎంపిక పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు తేదీ 1.9..2016 31.8.2017 మధ్య పుట్టిన వారై ఉండాలని యొక్క పాఠశాల ఎంపిక నాలుగో తరగతి కి నిర్వహించడం జరుగుతుందని ఇందులో పాల్గొన్న క్రీడాకారులు మూడవ తరగతి మార్కులు మేమో మరియు నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు తీసుకుని అదేవిధంగా ఫిజికల్ టెస్ట్ గురువారం రోజున నిర్వహించడం జరుగుతుందని ఉదయం క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు ఉదయం తొమ్మిదిన్నరకే మండలంలోని కనపర్తి హై స్కూల్ దగ్గరికి రాగలరని ఎంఈఓ వై రమేష్ కోరారు

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 17: విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థలు వ్యవహరిస్తు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యకుడు పొదల లవకుమార్ అన్నారు. మండల కేంద్రంలో మం గళవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లలో పాఠ్య పుస్తకాలతో పాటు స్టేషనరీ సామాగ్రి, స్కూల్ డ్రెస్లను అధిక ధరలకు ఇష్టానుసారంగా విద్యార్థులకు విక్రయిస్తూ, అధిక పీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అదికార్డులు స్పందించి ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఎ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్య మనిత్, గొడుగు రమేష్ కాసాని సాయి. శివకృష్ణ, గణేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం..

**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17/ వైరా (అక్షరంన్యూస్)

వైరా పట్టణంలోని 18వ వార్డు లో పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా వైరా పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పార్టీ పటిష్టంగా బలపడాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదోరకంగా అందుతున్నాయని వాటిని ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని గ్రామ కాంగ్రెస్ నాయకులను కోరారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో వార్డు అధ్యక్షఎన్నిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ , మాజి రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పమ్మి అశోక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు పొదిల హరినాథ్,ధర్నా శేఖర్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి లో వికసిత్ భారత్ సంకల్ప సభ




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 17: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇండియా ప్రపంచ స్థాయిలో అ గ్రాగమి దిశగా పయనిస్తుందని బీజేపైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మం గళవారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప సభకు మహిపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపి మండల అధ్య కుడు పుప్పాల వేణుకుమార్, కావటి ముత్యాలు, దామోదర్ రెడ్డి, పరుశరాములు, విజయబా స్కర్ రెడ్డి, పాశం వెంకటరెడ్డి, సదానందం, రంజిత్, సోమేశ్వర్, వసంత్, వెంకటేష్, చెవ్వ రాజు, బాల్నే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా స్థానిక ఎన్నికల స్టంట్ మాత్రమే..

### వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17/ వైరా (అక్షరంన్యూస్ )

రైతు భరోసా ఇచ్చామని సంబరాలు చేసుకోవడం కాదు, కౌలు రైతులు, రైతు కూలీలకు మీరు ఇస్తామని చెప్పిన 15 వేల సంగతి ఏంటి..?గత సంవత్సరం రైతు భరోసా ఎవరికి పడ్డదో ఎవరికి పడలేదో తెలియదు, కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం రైతు భరోసా విషయంలో అభాసుపాలైంది..!ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోయి 9 తేదీ లోగా 70 లక్షల మందికి రైతు భరోసా ఇస్తామని చెబుతున్నది, కాంగ్రెస్ పార్టీకి ఇది కొత్తేమీ కాదు...ఇలాంటి అబద్ధపు హామీలతోనే కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు...!

గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో 80 లక్షల మందికి ఒకే రోజు రైతుబంధు వేసిన ఘనత కెసిఆర్ ది...!

కెసిఆర్ పాలనలో రైతు బంధు చాలా గొప్పగా జరిగితే.. నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా చేతకాక రైతులను అయోమయంలో పెట్టింది..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లో అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని అంటున్నారు.గత సంవత్సరం ఎందుకు ఇవ్వలేదు.. ఎన్ని సార్లు మాట మార్చుతారు..

కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో చెప్పినట్లుగా 15 వేల రైతు భరోసా ఎప్పుడూ ఇస్తారు, అలాగే కౌలు రైతులకు 15 వేలు ఇస్తామన్నారు, రైతు కూలీలకు 12 వేలు ఇస్తామన్నారు, వాటి గురించి ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు..కెసిఆర్ పాలనలో ఒకే రోజు రైతుల అకౌంట్లో టింగు టింగు మని డబ్బులు జమైన విషయం రైతులు మర్చిపోలేరు..

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ముఖ్యమంత్రి తో సహా రాష్ట్రం దివాలా తీసిందని, గత ప్రభుత్వాన్ని, కెసిఆర్ ని బద్నాం చేయడమే పని పెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం..!అసెంబ్లీ సాక్షిగా కెటిఆర్, హరీష్ రావు ఎన్నిసార్లు లెక్కలు చెప్పిన, ప్రజలను మభ్యపెట్టి రైతు భరోసా ఎగబెట్టేకోసం, ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ఎగబెట్టేకోసం చేస్తున్నటువంటి నాటకం,

గతంలో కెసిఆర్ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో రైతులందరికీ రైతు భరోసా ఇచ్చింది,కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని కుదించి 3 ఎకరాలకు ఇచ్చింద్రు..ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం లాగానే 3 ఎకరాలకే ఇస్తారా.. 4 నుంచి ఆపై ఎకరాలు ఉన్న రైతుల సంగతేంటి..?..వీల్లు రైతులు కాదా..?, ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలి...!

అయినా మీరు ఇచ్చింది రైతు భరోసానా, లేక రైతు బంధునా...రైతు భరోసా అయితే మీరు ఎన్నికల్లో చెప్పినట్లుగా ఎకరాకు 15 వేలు ఇవ్వాలి కదా...?

కెసిఆర్ ప్రభుత్వం లో ఇచ్చిన రైతు బంధు నే కొనసాగిస్తున్నారు...మీరు ఇస్తామన్న ఎకరాకు 15 వేలు సంగతి ఏంటో రైతులకు చెప్పాలి

రైతు భరోసా ఇచ్చామని సంబరాలు చేసుకోవడం కాదు, కౌలు రైతులు, రైతు కూలీలకు మీరు ఇస్తామని చెప్పిన 15 వేల సంగతి ఏంటి... వీరికీ ఎప్పటిలోగా అకౌంట్ లో డబ్బులు వేస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సరైన సమాధానం చెప్పాలి..ఈ రైతు భరోసా హడావుడి గత సంవత్సరం లేదు, ఇప్పుడు స్థానిక ఎన్నికల వస్తున్నాయి కాబట్టి ఈ హడావుడి...! రైతుభరోసా వెనుక ప్రభుత్వం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఎజెండాను సెట్ చేసినట్టు తెలిసింది. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు..

# బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలి....




బెల్లంపల్లి,జూన్ 17(అక్షరం న్యూస్)

బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి కి యంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,యంసిపిఐ(యు) జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల, యువకుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం1993 సంవత్సరంలో బెల్లంపల్లి కేంద్రంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని, బెల్లంపల్లి సింగరేణి ప్రాంతం కావున ఈ కళాశాలలో మైనింగ్,ఎలక్ట్రికల్ ఇన్స్ట్రుమెంటేషన్ మరియు ఇతర కోర్సులను అందుబాటులో ఉంచిందని, ప్రతి సంవత్సరం వందలాదిమంది విద్యార్థులు ఈ కోర్సులను అభ్యసిస్తున్నారని, ఉత్తీర్ణులవుతున్నారని, ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని ఇక్కడి ప్రజలు, విద్యార్థులు కోరుకుంటున్నారని, రాజకీయ నాయకులు ఎలక్షన్లు వచ్చినప్పుడల్లా ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేస్తామని కల్లబొల్లి మాటలు ప్రజలను మభ్యపెడుతూ మోసగిస్తున్నారని,నాటినుండి నేటి వరకు పాలిటెక్నిక్ కళాశాలగానే మిగిలిందని ,ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకొని అప్గ్రేడ్ చేయించలేదని, దీనివల్ల విద్యార్థులు కరీంనగర్, వరంగల్,హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే స్తోమత లేక సాంకేతిక విద్యకు(ఇంజనీరింగ్) దూరమవుతున్నారని,గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది కళాశాలలను ఇంజనీర్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని, అందులో బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల పేరు లేకపోవడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేసి విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటును అందిస్తూ, వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు

# ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైన యువ ఆటగాళ్ళు



భారత క్రికెట్ జట్టు దాదాపు ప్రతి ఫార్మాట్ ఈ నెల నుండి ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులో ఇండియా సీనియర్, ఇండియా అండర్-19, ఇండియా-%ూ%, మహిళల జట్టు, ఇండియా దివ్యాంగ్ జట్టు ఉన్నాయి. అయితే ఇండియా-%ూ% ప్రయాణం ఇప్పుడు ముగిసింది. జూన్ 20 నుండి ఇండియా సీనియర్ జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత జూన్ 24 నుండి జూలై 23 వరకు జరిగే అండర్-19 జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ పర్యటనకు స్పెషల్ అట్రాక్షన్ గా వైభవ్ సూర్యవంశీ, కెప్టెన్ ఆయుష్ మాత్రే. కాగా ఈ పర్యటన కోసం జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సోమవారం గాయపడిన ఇద్దరు ఆటగాళ్ల స్థానంలో కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చారు. ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున అద్భుతంగా రాణించిన ఆయుష్ మాత్రే భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గత ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ తరపున 35 బంతుల్లో సెంచరీతో సహా 252 పరుగులు చేసిన 14 ఏళ్ల పేలుడు బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ కూడా ఈ జట్టులో ఉన్నాడు. గత సంవత్సరం %ఖూాజు%లో జరిగిన అండర్-19 ఆసియా కప్‌లో సూర్యవంశీ, మాత్రే భారత రన్నరప్ జట్టులో కూడా ఉన్నారు. అదే సమయంలో, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ అభిజ్ఞాన్ కుండును జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు.

ఈ ఇండియా-ఇంగ్లాండ్ అండర్-19 మ్యాచ్ లాఫ్‌బరో విశ్వవిద్యాలయంలో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ అవుతుంది. ఆ తర్వాత హెూవ్, నార్తాంప్టన్ , వోర్సెస్టర్‌లలో ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్ ఉంటుంది. దీని తర్వాత, ఇంగ్లాండ్ అండర్-19తో రెండు మల్టీ-డే మ్యాచ్‌లు వరుసగా బెకెన్‌హామ్, చెల్మ్స్‌ఫోర్డ్‌లో జరుగుతాయి.

**భారత అండర్-19 జట్టు:**

ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు, హర్వాన్ష్ సింగ్, ఆర్ఎస్ అంబ్రిస్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, అన్మోల్జిత్, డిపెప్ప, డిపెప్ప, డిపెప్ప, డిపెప్ప, డి.

**వన్డే సిరీస్ కోసం ఇంగ్లాండ్ అండర్-19 జట్టు**

థామస్ రీవ్ (కెప్టెన్), రాల్ఫీ ఆల్బర్ట్, బెన్ డాకిన్స్, జాడెన్ డెన్లీ, రాకీ ఫ్లింటాఫ్, అలెక్స్ ఫ్రెంచ్, అలెక్స్ గ్రీన్, జాక్ హెూమ్, జేమ్స్ ఇస్బెల్, బెన్ మేయెస్, జేమ్స్ మింటో, ఐజాక్ మొహమ్మద్, జోసెఫ్ మూర్స్, సెబ్ మోర్గాన్, అలెక్స్ వేడ్.

## కర్నాటకలో థగ్ లైఫ్ విడుదలకు లైన్ క్లియర్


**అడ్డుకోవడం సరికాదంటూ సుప్రీం ఆదేశం**




న్యూఢిల్లీ,జూన్17 'థగ్ లైఫ్' చిత్ర బృందానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కమల్‌హాసన్ నటించిన ఈ సినిమా కర్ణాటకలోనూ విడుదల చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ఈ సినిమాను కర్ణాటకలో నిషేధించిన సంగతి తెలిసిందే. దీనిపై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ మేరకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల వల్ల ఆ సినిమాను నిలిపివేయాలంటూ బెదిరించిన సంఘాలను సుప్రీం హెచ్చరించింది. అలాంటి బెదిరింపులు చట్టబద్ధం కాదన్న అత్యున్నత న్యాయస్థానం.. థియేటర్‌లలో ఏది ప్రదర్శించాలో నిర్ణయించే అధికారం ఆ సంఘాలకు లేదని స్పష్టంచేసింది. ఎవరైనా ఒక ప్రకటన చేసినప్పుడు దాన్ని మరో కామెంట్‌తో ప్రతిఘటించే స్వేచ్ఛ ఉంది కానీ.. థియేటర్‌లు తగలబెడతామని బెదిరించే అధికారం ఎవరికీ ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యనించింది. కర్ణాటక ప్రజలు కమల్‌హాసన్‌తో విభేదించే స్వేచ్ఛను కలిగిఉన్నారని.. అదే సమయంలో ప్రాథమిక హక్కులను కూడా కాపాడాలని కోర్టు పేర్కొంది. ఒక సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత దాన్ని విడుదల చేయాల్సిందేనని సుప్రీం ఆదేశించింది. దాన్ని చూడాలా, వద్దా అనే అధికారం పూర్తిగా ప్రజలకు ఉంటుందని.. బెదిరింపుల ఆధారంగా సినిమాను ఆపకూడదని స్పష్టంచేసింది.చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు నుంచి తనకు బదిలీ చేసుకున్న సుప్రీంకోర్టు.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందనను తెలియ జేయాలని ఆదేశించింది. ఈ విషయంలో నటుడు క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.

## విజయ్‌సేతుపతి, పూరి సినిమా

**టీమ్‌లో చేరిన సంయుక్త**



విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొంది స్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటి సంయుక్త జాయిన్ అయినట్లు తెలుపుతూ టీమ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆమె నడకలో హుందాతనం.. కళ్లల్లో ఆగ్రహం.. అంటూ సంయుక్తకు స్వాగతం పలుకుతూ ఆమెతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండనున్నట్లు వెల్లడించారు.

ఇప్పటికే ఈ సినిమాలో సీనియర్ నటి టబు భాగమైన విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు మొన్నటివరకూ వార్తలు వచ్చాయి. తాజాగా 'భిక్షాందేహి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నా రు పూరి జగన్నాథ్. ఆయన గత చిత్రాలు 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక సంయుక్త వరుస ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శీను దర్శకత్వంలో రానున్న 'అఖండ 2'లోనూ ఆమె భాగమయ్యారు. ఇటీవలే చిత్రబృందం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. ఇందులోనూ ఆమెది నటనకు ప్రాధాన్యమున్న పాత్రని తెలుస్తోంది.

# చిత్రోదయం

# ఢీ సీక్వెల్‌కు నేను రేడీ అంటున్న మంచు విష్ణు



తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మంచు విష్ణు. జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు తన హిట్ సినిమా 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడారు. 'ఢీ' సినిమా సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'ఆ సినిమా దర్శకుడు, నేను కలిసి సీక్వెల్ కోసం ప్రయత్నిస్తున్నాం. నేను ఆ చిత్రాన్ని ఎంతో ప్రేమతో చేశాను. ఏదో ఒకరోజు దర్శకుడు దాని సీక్వెల్ స్క్రిప్ట్‌తో నన్ను కలవాలని కోరుకుంటున్నాను. అదంతా రచయిత చేతుల్లోనే ఉంటుంది. స్క్రిప్ట్ సిద్ధమైన మరుసటి రోజే దాని షూటింగ్‌ను ప్రారంభిస్తాను' అని మంచు విష్ణు తెలిపారు.శ్రీను వైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. శ్రీహరి, జయప్రకాశ్‌రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌లో ఒకటిగా నిలిచింది. అలాగే తన మనసులో ఉన్న మరో కథను కూడా బయటపెట్టారు. ప్రస్తుతం తాను 'కన్నప్ప' ప్రచారంలో బిజీగా ఉన్నట్లు చెప్పిన విష్ణు.. వేరే సినిమాలు ప్లాన్ చేయడం లేదని వెల్లడించారు. అయితే, 1947 నేపథ్యంలో సాగే పీరియాడిక్ సినిమా చేయాలని తనకు ఎప్పటినుంచో ఆలోచన ఉందన్నారు. ఆ ఆలోచనను నిజం చేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. గతేడాది విడుదలై హిట్‌ను సొంతం చేసుకున్న ఫహద్ ఫాజిల్ 'ఆవేశం' సినిమా తెలుగు రీమేక్ చేయాలని అనుకున్నట్లు మంచు విష్ణు చెప్పారు. అయితే,

# క్రీడోదయం

## సింగిల్ మ్యాచ్‌లో మూడు సూపర్ ఓవర్లు

టీ20 మ్యాచ్?లో ఒక సూపర్ ఓవర్ జరగడం మామూలు విషయమే. ఇక మ్యాచ్? ఫలితం కోసం రెండో సూపర్ ఓవర్ ఆడడం కూడా అప్పుడప్పుడు చూశాం. అయితే దాదాపు రెండో సూపర్ ఓవర్?లోనే మ్యాచ్ ఫలితం వచ్చేస్తుంది. కానీ, తాజాగా ఓ మ్యాచ్?లో రెండో సూపర్ ఓవర్? కూడా టై అయ్యి, మ్యాచ్ మూడో సూపర్ ఓవర్?కు వెళ్లింది. దీంతో ఇంటర్నేషనల్ టీ20 క్రికెట్ చరిత్రలోనే సంచలనం నమోదైంది. నెదర్లాండ్స్, నేపాల్, స్కాట్లాండ్ జట్ల మధ్య టీ20 ట్రై సిరీస్ జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం నెదర్లాండ్స్- నేపాల్ తలపడ్డాయి. ఈ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో నేపాల్ కూడా 20 ఓవర్లు ఆడి 152 పరుగులకే పరిమితమైంది. చివరి ఓవర్లో 16 పరుగులు అవసరం కాగా, నేపాల్ 15 రన్స్? మాత్రమే చేసింది. దీంతో మ్యాచ్ టై అయ్యింది. ఇక ఫలితం కోసం సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది.




తొలి సూపర్ ఓవర్?లో మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 19 పరుగులు చేసింది. అనంతరం నెదర్లాండ్స్? కూడా 19 పరుగులే చేయడం వల్ల సూపర్ ఓవర్ కూడా టై అయ్యింది రెండో సూపర్ ఓవర్?లో మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 17 రన్స్ చేసింది. తర్వాత ఛేదనలో నేపాల్? కూడా 17 పరుగులే చేసింది. దీంతో రెండో సూపర్ ఓవర్ కూడా డ్రా అయ్యింది. ఇక ఫలితం కోసం మూడో సూపర్ ఆడాల్సి వచ్చిందిమూడో సూపర్ ఓవర్?లో నేపాల్ నాలుగు బంతులు ఆడి ఒక్క పరుగు కూడా చేయకుండా, రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో 1 పరుగు టార్గెట్?తో బరిలోకి నెదర్లాండ్స్ తొలి బంతికే సిక్స్ బాది ఉత్కంఠ మ్యాచ్?లో విజయం సాధించిందికాగా, అంతర్జాతీయ క్రికెట్?లో ఒకే మ్యాచ్?లో మూడు సూపర్ ఓవర్లు జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## గిల్ చరిత్ర సృష్టించే అవకాశం!?

**18ఏళ్ల తర్వాత ఇంగ్లండ్‌లో సిరీస్ గెలిచే చాన్స్**

విరాట్ కోహ్లీ, ధోనీ టెస్టులలో భారతదేశం అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరిగా పరిగణిస్తారు. కానీ వారు తమ సుదీర్ఘ కెరీర్‌లో ఒక్కసారి కూడా ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలవలేదు. టీమ్ ఇండియా చివరిసారిగా 18 సంవత్సరాల క్రితం ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఇప్పుడు 18 సంవత్సరాల తర్వాత, టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. గిల్ కెప్టెన్సీలో భారత్ ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఇది జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్ సిరీస్‌లో గిల్ తొలిసారిగా కెప్టెన్‌గా ఆడనున్నాడు. అతనికి ఇది అంత సులభం కాదు. కానీ గిల్ జట్టులో కెఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు, మ్యాచ్ స్వరూపాన్ని మార్చే సత్తా కలిగి ఉన్న ఆటగాళ్లు వీళ్లంతా. అటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియా ఇంగ్లండ్‌కు గట్టి పోటీనిస్తుంది. ఈ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌ను కూడా గెలుచుకోవచ్చు. ఒకవేళ ఈ జట్టు అలా చేయగలిగితే, 18 సంవత్సరాల తర్వాత భారత జట్టు ఇంగ్లండ్‌లో సిరీస్‌ను గెలుచుకుంటుంది. భారత జట్టు చివరిసారిగా 2007లో ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. అప్పుడు రాహుల్ ద్రవిడ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

భారతదేశం, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జూన్ 20 నుంచి హెడింగ్లీలో జరగనుంది. అదే సమయంలో, రెండో టెస్ట్ జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లో ప్రారంభమవుతుంది. మూడో మ్యాచ్ జులై 10 నుంచి లార్డ్స్‌లో జరగనుంది. సిరీస్‌లో నాల్గో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. అదే సమయంలో, సిరీస్‌లో చివరి మ్యాచ్ జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్‌లో జరుగుతుంది.శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.ఇప్పుడు భారత క్రికెట్ కీలక దశలో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి ముగ్గురు గొప్ప ఆటగాళ్ళు టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. రవీంద్ర జడేజా కూడా %ు%20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో భారత టెస్ట్ జట్టు కొత్త శకం ఆరంభం కానుంది. ఈ మార్పు దశలో జట్టు నిర్వహణ, సెలక్షన్ కమిటీ చాలా పెద్ద పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని పొడిగించాలని నిర్ణయించింది.క్రిక్‌బ్లాగర్ ప్రకారం, అజిత్ అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా కొనసాగవచ్చని %దీజజ×% వర్గాలు తెలిపాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609





# బహుముఖ ప్రజ్ఞాశాలి మ్యాజిక్ రాజాకు ఆత్మీయ సత్కారం

## – బ్రహ్మారథం పట్టిన కళాకారులు, కళా సంఘాల ప్రతినిధులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను స్థానిక కళాకారులు, కళాసంఘాల ప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కళారంగంలో ఆయన ప్రతిభను, చేసిన సేవలను కొనియాడారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ వేడుకలలో రాజా స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తా లో ఉన్న గోదావరి కళా సంఘాల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం రాజాకు ఆత్మీయ సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అవకాశాలు అందుబాటులో లేని రోజుల్లో.. ప్రత్యక్ష గురు శిక్షణ లేకుండా రాజా పలు కళలలో ప్రావీణ్యం సంపాదించడం, పలు రాష్ట్రాలలో ప్రదర్శనలివ్వడమే కాకుండా.. లెక్కకు మిక్కిలి అవార్డులు, పురస్కారాలు అందుకోవడం అభినందనీయమన్నారు. రాజా కవి, రచయిత, వ్యాఖ్యాత, ఇంద్రజాలికుడు, ధ్వన్యనుకరణ, మూకాభినయ కళాకారుడిగా, వెంట్రిలాక్విస్ట్, నటుడిగా, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో చిరపరిచితులన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బహిరంగ సభలకు వ్యాఖ్యాతగా వ్యవహరించడం రాజా ప్రతిభకు నిదర్శనమన్నారు. వర్ధమాన కళాకారులకు రాజా మార్గదర్శిగా నిలవాలన్నారు. కళాసంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిరీక్షణ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.చంద్రపాల్, ఇప్టా జాతీయ ఉపాధ్యక్షులు కే.స్వామి, ప్రజానాట్యమండలి, సాంస్కృతిక సారథి, కృషి, శిల్పి, శ్రీలక్ష్మీ నరసింహ, వీరాంజనేయ, స్నేహ, బాలాజీ ఫైన్ ఆర్ట్స్, నటరాజ నృత్య



నికేతన్, బిట్ బిట్ డ్యాన్స్ అకాడెమీ, యూ ట్యూబర్స్ అసోసియేషన్, బీసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు దయా నర్సింగ్, కాసిపాక రాజమౌళి, పొన్నం విజయకుమార్ గౌడ్, దేవి లక్ష్మినర్సయ్య, మొగరం రాంశంకర్, గట్టయ్య, మేజిక్ హరి, నాగెల్లి సాంబయ్య, కొండ్ర రాధాకృష్ణ, కోల కృష్ణ, తిప్పబత్తిని అంజయ్య, మేజిక్ శశి, వేముల అశోక్, కుమార్ పటేల్, పులియాల సతీశ్ కుమార్, గుమ్మడి పెద్దులు, నూకల మొండి, నాగుల శ్రీనివాస్, బీర్క లక్ష్మణ్, గొట్టె నాగరాజు, లెల్ల వెంకటేశ్వరరావు, అట్ల జగ్గయ్య, పులిపాక దేవా, గద్దల శశిభూషణ్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొని రాజాను అభినందించారు.

# బేగంపేట లో స్టాప్ డయే రియాపై అవగాహన



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 16 అక్షరం న్యూస్:**

జూన్ 16 నుంచి జులై 31 వరకు స్టాప్ డయేరియాపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందిని మండల వైద్యాధికారి ప్రదీప్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర బేగంపేట, మిగతా ఉప కేంద్రము లో మరియు కార్నర్స్ ప్రారంభించారు. stop diarrhea campaignలో భాగంగా 0 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారికి ఇంటికి ఒకటి చొప్పున పాకెట్స్ ద్వారా అందజేశారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు నీళ్ళ విరేచనాలు స్టార్ట్ అయిన ఎడల ఆ ద్రవాన్ని త్రాగిస్తూ దగర లోఉన్న ఆరోగ్య కేంద్రంకు వెంటనే తీసుకువెళ్ళాలని సూచించారు. ఇలా చేయటం వలన పిల్లలలో డీహైడ్రేషన్ బారినుంచి పిల్లలను కాపాడుకోగలమన్నారు. సరియైన సమయం లో చికిత్స కొరకు దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రం ను సందర్శిదం ఉత్తమంని పాలు ఇచ్చే తల్లుల పిల్లలు వాంతులు, విరేచనాలు అయినప్పుడు పాలను యధావిధిగా తల్లి పాలను పట్టించవచ్చునన్నారు. అలాగే పరి శుభ్రత చర్యలు పాటించాలని ఇంట్లో ని ఆహార పదార్థాల పై మూతలు ఉంచి ఆహారం కలుషితం కాకుండా చూడాలని భోజనం ముందు చేతులు శుభ్రం గా కడుక్కోవాలి, నీటిని కాచి చల్లార్చి వడకట్టి త్రాగవలెను ఇలా చేయటం వలన సీజన్ లో వచ్చే డయేరియా వ్యాధి నుంచి మనది మనం రక్షికోవడం జరుగుతుందన్నారు. ఈ వర్ష కాలం లో జ్వరం, డెగ్యూ వంటి వ్యాధులకు గురయే అవకాశం ఉంటుందని ప్రతి ఒకరు తమ ఇంటి పరిశ్రమల ను శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ వో భరత్ కుమార్, ల్యాబ్ టెక్నీషన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ క్వార్టర్ గా రామగిరి రత్నాపూర్ సబ్ స్టేషన్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 17 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ 33/11 కెవి సబ్ స్టేషన్ మండల హెడ్ క్వార్టర్ గా చేస్తూ ఎన్ పిడిసిఎల్ సిఅండ్ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రత్నాపూర్ గ్రామంలో సింగరేణి యాజమాన్యం సహకారంతో రూ. 4.50 కోట్లతో ఈ సబ్ స్టేషన్ నిర్మాణం జరిగింది. కాగా బేగంపేట లో సబ్ స్టేషన్ ఉండగా ఉండేది. దీనిని ఇక్కడి నుండే విద్యుత్ ఆపరేషన్ పనులు జరుగుతుండేవి. ఈ క్రమంలో రత్నాపూర్ లో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం జరిగింది. దీనితో వినియోగదారుల, ప్రజల సౌకర్యార్థం రామగిరి రత్నాపూర్ సబ్ స్టేషన్ లో ఏఈ తో పాటు ఆపరేషన్స్ అన్ని పనులు ఇక్కడి నుంచే జరుగాలని ఎస్ఈ మాధవరావు, మంథని డిఈ వెగ్గలం ప్రభాకర్ లు తెలిపారు. వినియోగదారులందరు తమ సేవలు స్థానికంగా వినియోగించుకోవాలని ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

# ప్రబోధ గీతం: వరకవి సిద్ధప్ప జీవితం

పరిచయం.. "గొప్పవాడను కాను, కోవిదుడను కాను,తప్పులున్నను దిద్దుడు తంద్రులారా..." అని వినయపూర్వకంగా తన తత్వాన్ని ప్రకటించిన కవి వరకవి సిద్ధప్ప, సూఫీ బోధనల ప్రభావంతో సమాజాన్ని చైతన్యపరిచిన తత్వకవి. కుమ్మరి కులంలో జన్మించిన ఆయన, కులవృత్తిని కొనసాగిస్తూ సాహిత్యరంగంలో విశేష కృషి చేశారు. తెలంగాణ తొలి సామాజిక కవిగా గుర్తింపు పొందిన సిద్ధప్ప, పదిహేనవ యేట నుంచే రామాయణం, భారతాలను అభ్యసించారు. పెద్ద చదువులు లేకపోయినా, సరస్వతీ మాత కటాక్షంతో కవిత్వాన్ని సృజించారు. అచల మార్గంలో ప్రయాణించి రాజయోగిగా మారారు. సమాజం కోసం తత్త్విక నేపథ్య సాహిత్యాన్ని నిర్మించారు.

నేపథ్యం.. సంచార జీవితం గడిపిన సిద్ధప్ప, వైరాగ్య భావనలతో భిక్కనూరు గ్రామంలో ఎక్కువకాలం నివసించారు. వారు వరంగల్ జిల్లా కోహెడ మండలం గుండారెడ్డి పల్లెలో 1903లో జన్మించారు. భిక్కనూరులో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి, 12 ఏళ్ల పాటు తపస్సు చేసి యోగసిద్ధిని పొందారు. వారి అసలు పేరు సిద్దిరామప్ప. వారి తల్లిదండ్రులు అనంతవరం లక్ష్మి, పెద్ద రాజయ్యలు.

విద్యాభ్యాసం.. నిజాం కాలంలో ఉర్దూ మీడియంలో ఏడవ తరగతి వరకు చదివారు.

ఉద్యోగ జీవితం.. కులవృత్తిని కొనసాగిస్తూ, జీవన సత్యాలను, తత్త్వాలను పాడి ప్రజలను చైతన్యపరిచారు. ఎలగండాల, చింతకుంట ప్రాంతాల్లో ఉపాధ్యాయునిగా పనిచేశారు. నిజాం పాలనపై విమర్శలు చేసినందుకు, అధికారుల ఆగ్రహానికి గురై ఉపాధ్యాయ వృత్తిని కోల్పోయారు.

రచనలు.. సిద్ధప్ప రచనలు "జ్ఞానబోధిని" పేరిట నాలుగు భాగాలుగా వెలువడ్డాయి. అలాగే, భిక్కనవోలు కందార్థాలు, వర్ణమాల కందార్థములు, కాలజ్ఞాన వర్ధమాన కందార్థములు, యాదగిరి నరసింహ స్వామి వర్ణమాల, విష్ణు భజనావళి, జీవ నరేంద్ర నాటకం, శివ భజనావళి, నీతి మంతుడు, అర్చకుల సుభోదిని, అశోక సామ్రాజ్యము (యక్షగానం), సంభాషణ, కాకి హంసోపాఖ్యానం వంటిఅనేక రచనలు చేశారు.

సిద్ధప్ప కాలానికీ తెలంగాణ నేపథ్య వాతావరణం.. హైదరాబాద్ సంస్థానం పోరాట, ఉద్యమాలతో అతలాకుతలమై ఉండేది. కరుడు కట్టిన మూఢనమ్మకాలు, ఊపిరి సల్పనివ్వని విశ్వాసాలు గుడిగట్టుకుని ఉండేవి. మాతృభాషకు ప్రాధాన్యత లేకపోవడం, దళిత బహుజనులకు చదువు అందని పరిస్థితి ఉండేది.

సామాజిక సేవ.. సిద్ధప్ప తన స్వగృహంలో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి, అక్కడికి వచ్చిన వారికి ఉచితంగా వైద్య సేవలు అందించారు.

రచనలు విశేషాలు.. సిద్ధప్ప రచనలు గజ పద్యాలలో "జ్ఞానబోధిని" పేరిట నాలుగు భాగాలుగా వెలువడ్డాయి. అ నుండి క్ష వరకు వర్ణమాలను ఉపయోగిస్తూ నృసింహస్వామిని కీర్తిస్తూ "శ్రీ ప్రతాప సింగరాయ నృసింహ స్వామి వర్ణమాల" ను రచించారు.

"ఏ కులంబని నను యెరుకతో నడిగెరు
నా కులంబును జెప్ప నాకు సిగ్గు
మా తాత మాలోడు మరియు వినుడు
మా యత్త మాదిగది మామ ఎరుకలవాడు
మా బావ బల్జతడు మానవతుడు
కాపు వారి పడుచు కాంత దొమ్మరి వేశ్య
భార్య గా వలె నాకు ప్రణయకాంత"

అంటూ "ఏ కులంబని" కవితలో కులమత బేధాలను పాటించరాదని ఆకాంక్షించారు.

సిద్ధప్ప బోధనలు.. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని, వేమనలను ఆదర్శంగా తీసుకుని సిద్ధప్ప తత్త్వాలు, కీర్తనలు రాశారు, ప్రబోధించారు.

"రాతి బొమ్మల యెదుట రుచిగా అన్నంబు
తినమన్న యా రౌతును తినదురన్న
పేదలకు అన్నం పెట్టు ధైర్యము లేదు
గట్టు రాళ్ళకు తిండి పెట్టగలవే"

అంటూ మానవత్వాన్ని ప్రశ్నించారు. విగ్రహారాధన కన్నా సాటి మనిషి కడుపు ఆకలిని చూడమని బోధించారు.

"జంధ్యము లేకున్నా జరగదా శివ పూజ
నామములో లేకున్నా నడవదు హరిభక్తి
సూకరంబునకు లేదా శూద్రులారా
గడ్డంబు లేకున్నగా నుండ గురువు
మేకపోతుకు వద మాన్యులారా...."

ఇలా వేష భాషలు, కులమతాలు ఎక్కువ తక్కువలు రూపురేఖలతో మనుషుల అడ్డుగోడలు నిర్మించుకోవడాన్ని కవి నొచ్చుకున్నారు. తత్త్వమెరిగిన వారికి తనువు ఎలా ఉన్నా జ్ఞానసిద్ధి ముఖ్యమని భావించారు.

"సన్యాసి నీ నీవూరు స్థలమెక్కడని
యంటే నలుదిక్కులకు నేనే యనాచాబలికి
భోగపు స్త్రీ నిన్ను
బొందువాడెవడంటే పైస గోటిన గోట్టి పరగ బలిక్కే"

అంటూ "ధనం మూలమ్ ఇదం జగత్" అనే సత్యాన్ని తనదైన శైలిలో ప్రబోధించారు. సన్యాసికి ప్రపంచమే ఇల్లు, అలాగే వ్యభిచారికి ధనవంతుడే భర్త, పైసా ఉంటేనే భావి సంబంధాలనీ లోకరీతినీ తనదైన శైలిలో చెప్పారు.

సిద్ధప్ప చెప్పిన కొన్ని బోధనలు.. బుద్ధిమంతులు పుణ్యపురుషార్థులైన వారు పదిమందిలో ప్రజ్ఞ పలకబోరు, తల్లిదండ్రుల కంటే ధనము లేదు, ఆత్మ కంటే వేరైనా హరిలేడు, ప్రపంచ జీవనరీతి విడవరాదు, జీవించడానికి కష్టపలమే మంచిది, నేను అనే అహం వీడాలి, పరమతం పట్ల అసహనం వలదు, నీవు నేను అనే బేధభావం విడవలే, ఇలా సిద్ధప్ప దిశ నిర్దేశము చేసే బోధనలు ఎందరికో ఆదర్శమయినాయి. సిద్ధప్ప ఆదర్శవాది చెడును ఎత్తి చూపినట్లే ఎక్కడ మంచి కనిపించినా ప్రశంసించారు. నిజాం రాజ్యం కూలిపోవాలనీ కోరుకున్నా వీరే, 1930లో తెలంగాణ వ్యాప్తంగా ఉర్దూ, తెలుగు మీడియం రెండిటిని పాఠశాలలో ప్రవేశపెట్టిన నాటి ఆఖరి నిజాం రాజా ఉస్మాన్ అలీఖాన్ ను మెచ్చుకుంటూ పద్యాలు కూడా రాశారు.

సిద్ధప్పకవి ప్రత్యేకతలు.. సరస్వతీ మాత వరప్రసాదంగానే విద్యా జ్ఞానం లభించిందని చెప్పుకున్న సిద్ధప్ప తెలుగు, హిందీ, ఉర్దూ, ఫార్సీ, ఇంగ్లీష్, సంస్కృత భాషల్లో ప్రావిణ్యాన్ని సంపాదించారు.

ఇతర విశేషాలు... గాంధీజీ సిద్ధాంతాలకు ప్రభావితుడై స్వదేశీ వస్త్రాలను వాడాలని పిలుపునిచ్చారు. సిద్దప్ప గాంధీజీ సిద్ధాంతాలకు బద్ధుడు కావడం చేత గాంధీ టోపీ ధరించినందుకు రజాకార్లు ఆయనను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారు. సిద్ధప్ప కాలజ్ఞాన దృక్పథంతో నైజాం ప్రభుత్వం భారతదేశంలో విలీనం అవుతుందనీ భవిష్యత్ దర్శనం చేశారు. కరీంనగర్ ప్రాంతం " మానేరు " జిల్లాగా ఏర్పడుతుందనీ ఊహించారు. సిద్ధప్ప పేరిట ఒక సాహితీ కేంద్రము కూడా ఉంది. ఇది సిద్దప్ప సమాధి వద్ద స్మారక కళా పీఠాన్ని ఏర్పాటు చేయాలని ప్రయత్నం సంకల్పంచింది. భక్తుల నుంచి కూడా ఆ డిమాండ్ ఎప్పటినుంచో వస్తున్నా ఎందుకో ఇంతవరకు కార్యాచరణ జరగలేదు.

సిద్ధప్ప పై ప్రముఖుల భావనలు... 1967లో లాల్ బహుదూర్ శాస్త్రి సిద్ధప్పను గురించి ఇలా అన్నారు. " ఈనాడు భారతీయ భాషలలో ముఖ్యంగా తెలుగులో విశ్వేశ్వర కవి,చిత్రకవి పెద్దన, తిమ్మన వంటి కవులే కాక వేదాంతులలో వటమూలుడు, నామయోగి, సిద్ధప్ప వరకవి, రాజయోగి,పరమానంద తీర్థులు అటూ వేదాంతములోనూ ఇటూ రసవత్తమైన కవితలను వెలయించడములోనూ వెల్లడించిన భావాలు అపూర్వమైనవి " అని వీరిని గురించి ప్రశంసించారు. కిషన్ ప్రసాద్, పీర్ షాషా, తారా చంద్రప్రసాద్ బూర్గుల రామకృష్ణ వంటి ప్రముఖుల ప్రశంసలను కూడా పొందారు సిద్ధప్ప. 1945లో కాశీయాత్ర చేసిన సిద్ధప్ప గాంధీ ప్రచార సభలకు వెళ్లారు. అక్కడ జవహర్ లాల్ నెహ్రూను కలిసి వారి జాతకచక్రాన్ని వేసి వారి చేత " భూషణ సన్మానాన్ని " పొందారు. " గోల్కొండ కవుల సంచిక " లో కూడా సిద్ధప్ప ప్రస్తావన ఉంది. సురవరం ప్రతాపరెడ్డి వీరిని పరిచయం చేస్తూ " బ్రహ్మం గారి వంటి గురువు, సిద్ధప్ప వంటి శిష్యుడు లేరని " ప్రశంసించారు.

పాఠ్యపుస్తకాలలో సిద్ధప్ప కవి... తెలంగాణ పాఠ్యపుస్తకాల పాఠ్యాంశాలలో 9వ తరగతి తెలుగు వాచకంలో సిదప్ప పద్యాలను విద్యార్థులకు పరిచయం చేశారు. మరియు తెలంగాణ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పాఠ్యపుస్తకాలలో సిద్ధప్ప రచన " జ్ఞానబోధ " లోని కొద్ది భాగం పాఠ్యాంశంగా ఉన్నది.

సిద్ధప్ప జీవితాన్ని, కవిత్వాన్ని అధ్యయనం చేసిన కొన్ని ముఖ్య గ్రంథాలు: వరకవి సిద్ధప్ప జీవితం – సాహిత్యం (తెలంగాణ వివేక రచయితల సంఘం, 2012) – ఈ గ్రంథం సిద్దప్ప జీవిత విశ్లేషణతో పాటు ఆయన రచనలు, తాత్విక దృష్టిని సమగ్రంగా సమీక్షిస్తుంది, తెలంగాణ తత్త్వ కవులు (డా. ఎన్. కృష్ణం) – ఇందులో సిద్దప్ప జీవితం, రచనలు, సామాజిక పరిణామాలపై విస్తృతంగా చర్చించబడింది, సిద్దప్ప సాహిత్య పరిశోధన (పొరాజుల శ్రీనివాసరావు) – సాహిత్య పద్ధతులు, భాషా శైలి విశ్లేషణతో కూడిన పుస్తకం.,భిక్కనూరు వరకవి సిద్ధప్ప: జీవితం, రచనలు, దత్తత (డా. వెంకట రమణ) – సిద్ధప్ప కవిత్వం, తాత్వికత మరియు సేవా చరిత్రపై సమగ్ర గ్రంథం,తెలంగాణ రాష్ట్రీయ కుమర సంఘం మరియు తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో వరకవి సిద్ధప్ప " జయంతోత్సవాలు " జరిగాయి. ఈ సందర్భంగా ఆయన స్మారక కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. సిద్ధప్ప రచనలను " తత్వ కవిత" గా తెలంగాణ బుక్ ట్రస్ట్ ప్రచురించింది. 2012లో కార్తీక పౌర్ణమి రోజున తెలంగాణ వివేక రచయితల సంఘం " వరకవి సిద్దప్ప జీవితం–సాహిత్యం" అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించింది. మరియు వరకవి సిద్ధప్ప తత్త్వ కవితా (1903–84) పేరుతో సామిడి జగన్ రెడ్డి గారి సంపాదకత్వం లో వెలువడింది.

సిద్ధప్పపై వ్యాసాలు.. విపులమైన పరిశోధనలు, వ్యాసాలు పత్రికలలో వెలువడ్డాయి. ముఖ్యమైనవి:

తెలంగాణ సాహిత్య పరిశోధన లో "వరకవి సిద్దప్ప: సామాజిక చైతన్య కవి" (డా. ఎన్. కృష్ణం), తెలుగు సాహిత్య శాస్త్రం లో "సిద్దప్ప రచనల తాత్విక విశ్లేషణ" (డా. పి. శ్రీనివాస్),తెలంగాణ విద్యార్థి సంకీర్తనం లో "సిద్ధప్ప కవిత్వంలో సామాజిక మార్పు" (శ్రీమతి అనిత),భారతీయ తత్వసాహిత్యం జర్నల్ లో "సిద్దప్ప రచనలు మరియు యోగసిద్ధి దృక్పథం" (డా. రామచంద్ర),తాత్విక రచనలతో ఔన్నత్యాన్ని చాటిన సిద్ధప్ప వరకవి (వ్యాసం)– వాసవవేణి పరుశురాం, గొప్ప కవి మన సిద్దప్ప (వ్యాసం)–కత్తుల శ్రీనివాస రెడ్డి, వరకవి సిద్దప్ప తత్త్వ కవిత ఔచిత్యం (వ్యాసం)–సంగెము పరమేశ. ఈ వ్యాసాలు సిద్దప్ప సాహిత్యం, తాత్వికత, సామాజిక సేవల వివరణను, సమకాలీన సాంఘిక పరిణామాల్లో ఆయన పాత్రను స్పష్టం చేస్తాయి.

సామాజిక సేవ మరియు ఆశ్రమం.. సిద్దప్ప భిక్కనూరు గ్రామంలో ఆశ్రమం ఏర్పాటు చేసి, అందరికీ ఉచిత వైద్య సేవలు, సామాజిక సేవలు అందించారు. విద్యాబోధన, యోగ సాధనలతో ప్రజల జీవితాల మెరుగుదల కోసం నిరంతరం కృషి చేశారు. తన ఆశ్రమంలో అనేక విద్యార్థులు, యోగ సాధకులు శిక్షణ పొందారు.

సిద్ధప్ప కవి ప్రత్యేకత...అనేక భాషలలో ప్రావీణ్యం (తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత, ఫార్సీ, ఇంగ్లీష్)

సాహిత్యంలో పామరులకు సులభమైన భాష వినియోగం... తాత్వికత, భక్తి, సామాజిక సందేశాలను సమన్వయపరిచిన పద్యరచన ధర్మం, మానవత్వం, సమాజం పట్ల పటిష్టమైన బోధనలు

సిద్ధప్పపై ప్రముఖుల అభిప్రాయాలు...1967 లో భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సిద్ధప్పను "తెలుగులో విశ్వేశ్వర కవి, పెద్దన, తిమ్మనలతో సమానమైన వేదాంత కవి" అని ఘనంగా ప్రశంసించారు. కిషన్ ప్రసాద్, పీర్ షాషా, తారా చంద్రప్రసాద్, బూర్గుల రామకృష్ణ వంటి ప్రముఖులు సిద్దప్ప కవిత్వం, సామాజిక దృక్పథాన్ని మన్నించారు. 1945 లో ఆయన కాశీ యాత్రలో జవహర్ లాల్ నెహ్రూ వారి అభినందనలు అందుకున్నారు.

సిద్ధప్ప వారసత్వం... వారసులు సిద్దప్ప ఆశయాలను కొనసాగిస్తూ, ఆయన రచనలు, జీవితం పై పుస్తకాలు ప్రచురించారు. భిక్కనూరు ఆశ్రమం మరియు గుండారెడ్డి పల్లెలో ఆయనజయంతిఉత్సవాలుప్రతి సంవత్సరం జరుపుకుంటారు.

ఉపసంహారం...1984 మార్చి 23న యోగముద్రలో కైవల్యాన్ని పొందిన వరకవి సిద్దప్ప, తెలుగు సాహిత్యం మరియు సామాజిక పరిణామాలలో శాశ్వత ముద్ర వేసారు. ఆయన రచనలు, సేవలు, తాత్విక బోధనలు తెలంగాణకు ఒక ఆధ్యాత్మిక, సాంఘిక సంపదగా నిలిచాయి.

సారాంశం... వరకవి సిద్దప్ప తాత్విక, భక్తి, సామాజిక రచయితగా తన కవిత్వం, జీవితం ద్వారా తెలంగాణ సాహిత్యానికి మరియు సమాజానికి అపార సేవ చేశాడు. ఆయన రచనలు సుస్పష్టమైన సాంఘిక సందేశాలు మరియు తాత్వికతను కలిగి ఉండగా, జీవితం పరిశోధనలో జీవనగ్రంథాలు, వ్యాసాలు కూడా ఆయన విశేష ప్రాముఖ్యతను గుర్తుచేస్తాయి.

**డా. ఐ. చిదానందం తెలుగు అధ్యాపకులు, వెల్దండ జూనియర్ కళాశాల.**

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### ... జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 17 అక్షరం న్యూస్**

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని అన్నారు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టు పై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టెందుకు ఒక్కో మహిళా సభ్యురాలి పై రోజుకు 200 రూపాయలు ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మనం అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. ర్యాంప్ ప్రాజెక్టు క్రింద ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో చిన్నచిన్న వ్యాపారాల ఏర్పాటు కోసం, వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు వినూత్నంగా కృషి చేయాలని అన్నారు. జూన్ 20 నుంచి రాఖీల తయారీ చేయడం పై శిక్షణ అందిస్తామని, దీని వల్ల రాబోయే రోజుల్లో మంచి వ్యాపార అవకాశాలు ఉంటాయని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల మార్కెట్ చాలా పెద్దగా ఉంటుందని అన్నారు. కిరాణా షాపు, గిర్ని సెంటర్ ఏర్పాటు వంటి బిజినెస్ ఏర్పాటు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మనిషికి శారీరక శ్రమ లేకపోవడం వల్ల అసంక్రామిక వ్యాధులు వస్తాయి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నా ప్రసన్నకుమారి



**పెద్దపల్లి టౌన్ జూన్ 17 అక్షరం న్యూస్**

సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం ఆవరణలో అంతర్జాతీయ యోగ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని యోగ అభ్యాస కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆయుర్వేద విభాగం ద్వారా నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక శ్రమ లేకపోవడం వలన అసంక్రామిక వ్యాధులు అయిన రక్తపోటు మధుమేహం మరియు ఒబేసిటీ లాంటి వ్యాధులు వస్తున్నాయి అని అన్నారు కావున జీవన శైలిని మార్చుకొని ప్రతిదినం కొంత సమయాన్ని వెచ్చించి యోగ చేయాలని అని అన్నారు యోగ వలన శరీర అవయవాలు స్ట్రెచ్ కావడం జరిగి శారీరక శ్రమ కలుగుతుంది మరియు మానసిక ఒత్తిడి తగ్గుతుంది అని అన్నారు అందుకే రోజు యోగను దిన చర్యలో భాగం చేసుకోవాలి అని అన్నారు తద్వారా శారీరక మానసిక ఆరోగ్యం వృద్ధి చెందుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రీరాములు డాక్టర్ కిరణ్ మరియు జిల్లా ఆయుష్ ఇన్చార్జి డాక్టర్ అరుణ డిపిఎంఓ విద్యా సాగర్ ఆయుష్ వైద్యులు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఇతర కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు

## ఎంఇఓ జాడేది....?

### మండల ఎంఆర్ సి తాళం తీయడం లేదులి స్కూల్స్ ప్రారంభం నుండి ఎంఆర్ సి ఇష్టారాజ్యం

**మహబూబాబాద్ జిల్లా/గంగారం/ జూన్ 17(అక్షరం న్యూస్)**




గంగారం మండల కేంద్రము లోని ఎంఆర్ సి సెంటర్ ఓపెన్ కావడం లేదు ప్రతిరోజు విషయలు కుడా ఎంఆర్ సి కొత్త గూడ నందు రావాలి అని చెప్ప డం సరి అయిన్నాది కాదు కోన్ని స్కూల నుండి ప్రారంభం టీచర్స్ ని తీసుకున్నారు కానీ వారు కుడా గంగారం మండల ఎంఆర్ సి లు ఉండడం లేదు ఎందుకు మరియు మండల విద్యాశాఖాధికారి ఉండి ఎంఆర్ సి సేవలు నడపలికాని నడపడం లేదు ఉపాధ్యాయులు పనుల కోసం ఎంఆర్ సి సెంటర్ రావడం తో తాళం వేసి ఉండడం తో తిరిగి ఉపాధ్యాయులు స్కూలకు పోతున్నారు కోత్తగా వచ్చిన ప్రారంభం టీచర్స్ అందుబాటులో ఉండాలి కోన్ని చోట్ల స్కూల్ లో ఒక్కరు ఉపాధ్యాయుడు ఉన్న చోట ఎమైనా రిపోర్ట్స్ ఇవ్వాలి అంటే ఎంఆర్ సి కొత్త గూడ వెళితే ఆ స్కూల్ మూత పడుతుంది ఇక్కడ గంగారం మండలం లోని ఎంఆర్ సి సేవలు నడిపే విధంగా చూడగలరాని ఉపాధ్యాయులు కోరారు దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారిస్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు యువకులు తదితరులు కోరారు

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

### ఎన్ టి పి స జడ్పీలో19 నుంచి పోటీలు ప్రారంభం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హకింపేట,ఆదిలాబాద్, కరీంనగర్ లోని క్రీడా పాఠశాలల్లో 2025-2026 విద్యా సంవత్సరానికి 4వ తరగతిలో ప్రవేశాల కొరకు ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు రామగుండం, పాలకుర్తి, మరియు అంతర్గాం మండల విద్యాధికారులు తెలియజేశారు. పాలకుర్తి మరియు అంతర్గాం మండలాల ఎంపిక పోటీలు ఈనెల 19వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జ్యోతి నగర్ ఎన్టిపిసి లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక పోటీలలో పాల్గొనేవారు ఉదయం 10 గంటలకు రిపోర్టు చేయాలని, అలాగే ఈనెల 20వ తేదీన రామగుండం మండల స్థాయి ఎంపిక పోటీలకు హాజరయ్యేవారు ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేయాలని తెలియజేశారు. మరింత సమాచారం కొరకు మండల విద్యాధికారులను లేదా పీడీలను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య, అంతర్గాం విద్యాధికారి ఏకాంబరం, పాలకుర్తి మండల విద్యాధికారి విమల, పిడీలు ఐల విజయ్ కుమార్, కనుకుంట్ల లక్ష్మణ్, టీ శోభారాణి, జి మాధవి సోమశేఖర్, జావిద్, సయ్యద్ ఖాజాబీ, రమ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా స్థానిక ఎన్నికల స్టంట్ మాత్రమే

### యాసంగి సన్నవడ్లకు క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ఎక్కడ రైతులను మోసం చేసిన రేవంత్ కాంగ్రెస్ సర్కార్

### బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి టౌన్ జూన్ 17 అక్షరం న్యూస్**

రైతు భరోసా ఇచ్చామని సంబరాలు చేసుకోవడం కాదని కౌలు రైతులు రైతు కూలీలకు ఇస్తామని చెప్పిన 15 వేల సంగతి ఏంటి అని గత సంవత్సరం రైతు భరోసా ఎవరికి పడ్డదో ఎవరికి పడలేదో తెలియదని కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం రైతు భరోసా విషయంలో అభాసుపాలైందని రేవంత్ సర్కార్ ని ప్రశ్నించారు బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ముఖ్యమంత్రికి గుర్తు వచ్చిందని యాసంగిలో సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాలకి 500 బోనస్ అందిస్తామని చెప్పి ఇంతవరకు రాష్ట్రంలో ఏ ఒక్కరికి బోనస్ అందించలేదని మండిపడ్డారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోయి 9 తేదీ లోగా 70 లక్షల మందికి రైతు భరోసా ఇస్తామని చెబుతున్నదని కాంగ్రెస్ పార్టీకి ఇది కొత్తేమీ కాదని అన్నారు ఇలాంటి అబద్ధపు హామీలతోనే కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో 80 లక్షల మందికి ఒకే రోజు రైతుబంధు వేసిన ఘనత కెసిఆర్ కి మాత్రమే సాధ్యమవుతుందని కెసిఆర్ పాలనలో రైతు బంధు చాలా గొప్పగా జరిగితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా చేతకాక రైతులను అయోమయంలో పెట్టిందని విమర్శించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లో అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని అంటున్నారని గత సంవత్సరం ఎందుకు ఇవ్వలేదని ఎన్ని సార్లు మాట మార్చుతారన్నారు కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో చెప్పినట్లుగా 15 వేల రైతు భరోసా ఎప్పుడూ ఇస్తారు అలాగే కౌలు రైతులకు 15 వేలు ఇస్తామన్నారు రైతు కూలీలకు 12 వేలు ఇస్తామన్నారు వాటి గురించి ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు కెసిఆర్ పాలనలో ఒకే రోజు రైతుల అకౌంట్లో టింగు టింగు మని డబ్బులు జమైన విషయం రైతులు మర్చిపోలేరని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి తో సహా రాష్ట్రం దివాలా తీసిందని గత ప్రభుత్వాన్ని కెసిఆర్ ను బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని అసెంబ్లీ సాక్షిగా కెటిఆర్ హరీష్ రావు ఎన్నిసార్లు లెక్కలు చెప్పిన ప్రజలను మభ్యపెట్టి రైతు భరోసా ఎగబెట్టేకోసం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ఎగబెట్టేకోసం చేస్తున్నటువంటి నాటకం అన్నారు గతంలో కెసిఆర్ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో రైతులందరికీ రైతు భరోసా ఇచ్చారని



కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని కుదించి 3 ఎకరాలకు ఇస్తున్నారని ఈసంవత్సరం కూడా గత సంవత్సరం లాగానే 3 ఎకరాలకే ఇస్తారా అని 4 నుంచి ఆపై ఎకరాలు ఉన్న రైతుల సంగతేంటి వీల్లు రైతులు కాదా ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు అయినా మీరు ఇచ్చింది రైతు భరోసానా లేక రైతుబంధు రైతు భరోసా అయితే మీరు ఎన్నికల్లో చెప్పినట్లుగా ఎకరాకు 15 వేలు ఇవ్వాలి కదా అన్నారు కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన రైతు బంధునే కొనసాగిస్తున్నారని ఇస్తామన్న ఎకరాకు 15 వేలు సంగతి ఏంటో రైతులకు చెప్పాలన్నారు రైతు భరోసా ఇచ్చామని సంబరాలు చేసుకోవడం కాదని కౌలు రైతులు రైతు కూలీలకు మీరు ఇస్తామని చెప్పిన 15 వేల సంగతి ఏంటని వీరికీ ఎప్పటిలోగా అకౌంట్ లో డబ్బులు వేస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సరైన సమాధానం చెప్పాలన్నారు ఈ రైతు భరోసా హడావుడి గత సంవత్సరం లేదని ఇప్పుడు స్థానిక ఎన్నికల వస్తున్నాయి కాబట్టి ఈ హడావుడి చేస్తున్నారని రైతుల మీద ప్రేమతో కాదని రైతుభరోసా వెనుక ప్రభుత్వం సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఎజెండాను సెట్ చేసినట్టు తెలుస్తుందని రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు

# ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు జన్మదిన వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రామగుండం ముద్దుబిడ్డ హర్కర వేణుగోపాల్ రావు జన్మదినం సందర్భంగా మంగళవారం ఎన్టిపీసీ సాయి సేవా సమితి ప్రాంగణంలో జిల్లా ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బాబర్ సలీమ్ పాషా ముఖ్య అతిథిగా హాజరై, పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఈ కార్యక్రమంలో మాదర బోయిన రవికుమార్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం.డి. రహీం, భారత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్, గోషిక రవి, అర్కూటి రాజమల్లు, బొద్దున శ్రీనివాస్ సాయి సేవ సమితి నిర్వాహకులు అశోక్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబర్ సలీం పాషా మాట్లాడుతూ వేణుగోపాలరావు కాంగ్రెస్ పార్టీలో మరిన్ని పదవులు చేపట్టాలని కోరారు. హైదరాబాదులో ప్రోటోకాల్ చైర్మన్ గా నిజాయితీగా పనిచేస్తూ ప్రభుత్వ సలహాదారుగా ఎంపికయ్యారని ఆయన అన్నారు. రామ గుండం ముద్దుబిడ్డగా ఈ ప్రాంతానికి వన్నెతెస్తున్న అరక్కర వేణుగోపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్ టి పి సి సి ఎం డి గురుదీప్ సింగ్ పదవీకాలం మరో ఏడాది పొడిగింపు!?

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విద్యుత్తు రంగ రారాజు ఎన్టిపిసి లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గురు దీప్ సింగ్ పదవీకాలం మరో ఏడాది పొడిగించే అవకాశం కనిపిస్తుంది. ఎన్టీపీసీ (నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్) ప్రస్తుత చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) గురదీప్ సింగ్ పదవీకాలం జూలై 31తో ముగియనున్నది. అయితే, ఇప్పటివరకు కొత్త సీఎండీ ఎంపిక ప్రక్రియలో గణనీయమైన పురోగతి లేదు. సార్వత్రిక రంగ సంస్థల ఎంపిక మండలి (పీఈఎస్‌బీ) ఈ నెల 21 నుంచి 22 తేదీల మధ్యలో మొత్తం 12 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూకు పిలిపించి పరీక్షించింది. అయితే, ఒక్కరినీ కూడా ఎన్టీపీసీ సీఎండీ పదవికి సిఫార్సు చేయలేదు. ఈ నేపథ్యంలో, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు పీఈఎస్‌బీ సూచన మేరకు 'సెర్చ్-కమ్-సెలెక్షన్ కమిటీ' (ఎస్‌సీఎస్‌సీ) ఏర్పాటు చేసి తదుపరి ఎంపిక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. సాధారణంగా ఈ కమిటీ ఏర్పడిన తర్వాత నాలుగు వారాల పాటు దరఖాస్తులను స్వీకరించి, మూడు నెలల వ్యవధిలో ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తుంది. ఈ లెక్కన చూస్తే, జూలై నెల ముగిసేలోగా కొత్త సీఎండీని నియమించే అవకాశాలు చాలా తక్కువగానే కనిపిస్తున్నాయి. దీంతో గురుదీప్ సింగ్ పదవీకాలం పొడిగించక తప్పదు పరిస్థితి కనిపిస్తోంది. 2016లో ఎన్టిపిసి లో సీఎండీగా చేరిన ఆయన దాదాపు పది సంవత్సరాలు సమర్ధవంతంగా పనిచేస్తున్నారు. ఈ 10 ఏళ్లకాలంలో ఎన్టిపిసి సిలిమిటెడ్ అనేక మైలురాళ్లు అధిగమించి కొత్త చరిత్ర సృష్టించాయి. ఎన్టిపిసికి అనుబంధంగా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేశారు.



## రెవెన్యూ సదస్సులో రైతులకు మేలు





**మహబూబాబాద్ జిల్లా/గంగారం/ జూన్ 17(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని మహాదేవుని గూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వివిధ భూసమస్యలకు సంబంధించిన రైతుల నుండి 6ఆర్జీలు రావడం జరిగినది రైతులు రెవెన్యూ సదస్సులో పాల్గొని అర్జీలు పెట్టుకున్నారు సదస్సు లో రెవెన్యూ అధికారులు గంగారం తహశీల్దార్ బి బాలకిషన్ మరియు ఎఎస్ ఓ సుమలత జూనియర్ అసిస్టెంట్ దుర్గం రవీందర్ రాధాకృష్ణ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## కోమట్లగూడెం బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేదెప్పుడు ....?

### కాంట్రాక్టర్ అధికారులు కుమ్మకాయారు





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 17(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని కోమట్లగూడెం బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేదెప్పుడు వర్షాకాలం సమీపిస్తున్న వేళ కోమట్లగూడెం గ్రామం నుండి నర్సంపేట ఇల్లందు కొత్త గూడ ఆసుపత్రి మరియు మండలాలకు ప్రజలు వెళ్లాలంటే అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి తో అవస్థలు పడుతున్నారు బ్రిడ్జి ప్రక్కకు కొంచెం మొరం పోసి మధ్య లోనే వదిలేయడంతో రానున్న వర్షాలకు రాక పోకలు అంతరాయం ఏర్పడుతుందని వాహనదారులు వాపోతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని అధికారులను గ్రామస్తులు యువకులు కోరారు .



## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డిని కలిసిన.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా

**శేరిలింగంపల్లి జూన్ 17 అక్షరం ప్రతినిధి**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డిని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా.

## మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తా

### మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**పెద్దపల్లి టౌన్ జూన్ 17 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలోమైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలంగాణ కార్మిక, మైనింగ్ శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం రోజున పెద్దపల్లికి చెందిన మైనారిటీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీర్జా అహ్మద్ బేగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీల కోసం ప్రవేశపెట్టే పథకాలను రాష్ట్రంలోని మైనార్టీలందరికీ అందేటట్టు చూడాలని,రాబోయే అన్ని సంక్షేమ పథకాలతోపాటు ముస్లిం యువతకు నైపుణ్యాభివృద్ధి, విద్యకు ఆర్థిక సాధికారత అవసరమని దానికి తమ వంతు కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి డాక్టర్ వివేక్ సానుకూలంగా స్పందించి, మైనార్టీల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరిస్తనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్జా జావిద్ బేగ్, మీర్జా సాజిద్ బేగ్, మీర్జా మొహిద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు

## వైద్య మరియు ఆరోగ్య శాఖలో పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం



**పెద్దపల్లి టౌన్ జూన్ 17 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు బస్తీ దవాఖానా లలో పనిచేయుటకు గాను వైద్యాధికారులు -08 పోస్టుల కొరకు దరఖాస్తులను కోరనైనది పూర్తి వివరాల కోరకు జిల్లా వెబ్ సైట్ www.peddapalli.telangana.gov.inలో సందర్శించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కోరారు

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 17 అక్షరం న్యూస్‌బీ**

పెద్దపల్లి మండలం పెద్దపల్లిలో ఎరువులు పురుగుమందులు విత్తనాల దుకాణాలను పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఆది రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దపల్లి శ్రీ శ్రీనాథ్, మరియు మండల వ్యవసాయ అధికారిని శ్రీమతిఅలివేణితో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డీలర్లు నకిలీ పురుగు మందులు ఎరువులు, విత్తనాలు అమ్మకూడదని స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు అన్ని సవ్యంగా కంట్రోల్ ఆర్డర్ ప్రకారం రిజిస్టర్లను నిర్వహించాలని మరియు రైతులు కోరుకున్నటువంటి విత్తనరకాలను గాని , ఎరువులు కానీ పురుగు మందులు కానీ ఇవ్వాలని, గడువు ముగిసినటువంటి పురుగుమందులు కానీ విత్తనాలు కానీ ఎరువులను కానీ ఎప్పటికప్పుడు వెనక్కి తిరిగి పంపించాలని నెట్టి పరిస్థితులలో రైతులకు అమ్మకూడదని తెలిపారు మరియు ఈ సందర్భంగా రైతు సోదరులకు వరిలోమధ్య కాలిక రకాలను వేసుకోవాలని సూచించారు.

# జూన్-18 సోమరాజు రామానుజరావు జయంతి సందర్భంగా....

## తెలుగు నాటక రంగంలో స్వాతంత్ర్య హోమధ్వజం - సోమరాజు రామానుజరావు

**ప్రస్తావన:** తెలుగు నాటక సాహిత్యంలో తొలితర రచయితలలో సోమరాజు రామానుజరావు గారి స్థానం విశిష్టమైనది. ఖమ్మం జిల్లాలోని భద్రాచలం సమీప గ్రామమైన దుమ్ముగూడెంలో 1896 జూన్ 18వ తేదీన జన్మించారు.. వీరి తల్లిదండ్రులు అచ్చమాంబ, కోదండరామయలు. వీరి విద్యాభ్యాసం భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాంతాల్లో సాగింది."రోజుకో నాటకం" రాయగల సత్తా ఉన్న కర్తగా పేరొందారు.

**నాటక సాహిత్యంలో రామానుజరావు పాత్ర**

సోమరాజు రామానుజరావు గారు నాటక రచయితగా తెలుగులో ఒక ప్రత్యేక ముద్రవేశారు. వీరి రచనల్లో మనోభావాల వైవిధ్యం, పాత్రల నిర్మాణంలో సమకాలీనత, భాషా సరళత, సంభాషణల లోతు మొదలైన అంశాలు ప్రత్యేకంగా చూడవచ్చు.

**సినిమా కథల రచయితగా పాత్ర**

తెలుగు సినిమా అభివృద్ధిలో సాహిత్యం కీలక పాత్ర పోషించిన సందర్భంలో, రామానుజరావు గారి నామం ప్రస్తావనీయమైనది. సినిమాకు కథలు అందించిన తొలి రచయితలలో ఆయన ఒకరు. దీనిపై కొంతమంది సాహితీవేత్తలు 'సినిమా కథ' అనే ప్రక్రియను "వచన నాటక కథనానికి సమాంతర ప్రకటన"గా భావించారు డా. కె.సత్యనారాయణ, తెలుగు కథలు - చిత్రం - జీవిత సంబంధం, 1992.,

వీరు రాసిన సినిమాల వివరాలు పూర్తిగా లభించకపోయినప్పటికీ, వారి రచనల శైలి పాత్యవస్తువుగా స్వీకరించబడిన అనుభవాలు కొన్ని ఉన్నట్టు పరిశోధనలో కనిపిస్తుంది. ఉదాహరణకు, 'పరిణయ సంగమం' అనే చిత్రానికి వీరే కథ అందించారని ఆధారాలు ఉన్నాయి.

**ఇతర రచయితలతో పోలికలు**

"సోమరాజు రామానుజరావు" అనే పేరుతో వేరే రచయితలు కూడా ఉండే అవకాశం ఉంది. కానీ నాటక రచయితగా ఖమ్మం జిల్లాలో జన్మించిన సోమరాజు రామానుజరావు గారి రచనలను స్పష్టంగా వేరుచేసే అవసరం ఉంది. ఉదాహరణకు, కొంతమంది వీరి రచనలను సోమరాజు సుబ్రహ్మణ్యం రచనలతో పొరపాటు జరుపుతున్నారు. ఇది బహుశా సంస్కృత నామాచ్ఛాయ వలన సంభవించిందని పరిశోధకులు (డా. ఎన్.యస్. రెడ్డి, తెలుగు నాటక సాహిత్యంలో పర్యాయ నామాలు, 2008) సూచిస్తున్నారు.

**రచనల ఆధారంగా వచ్చిన విమర్శలు, సమీక్షలు**

వీరి రచనలపై ప్రత్యేకంగా వచ్చిన విమర్శనాత్మక వ్యాసాలు చాలా తక్కువగా ఉన్నప్పటికీ, ప్రాంతీయ సాహిత్య గ్రంథాలయాలలో భద్రాచలం ప్రాంత రచయితలపై వచ్చిన సేకరణలలో ఈయనను "ప్రవాసి రచయితల సరసన నిలబెట్టిన నవ్యదర్శి"గా పిలిచారు.

**నాటక సాహిత్యం**

వీరి నాటకాలు కాలానుగుణ సమకాలీన చైతన్యానికి ప్రతిబింబాలుగా నిలిచాయి. ఉదాహరణకు తిలక్ రాయభారం (1921)స్వాతంత్ర్యోద్యమపు నేపథ్యాన్ని ప్రతిబింబించే ఉద్యమాత్మక నాటకం.స్వరాజ్య రథము (1922) రాజ్యాధికారాన్ని స్వయం నియంత్రణగా చూడాలన్న రాజకీయ స్ఫూర్తిని వెల్లడిస్తుంది.రంగూన్ రౌడీ (1929) విదేశీయుల పాత్రలతో భారతీయ జీవితా న్ని నిర్మించింది.తాజ్ మహల్ (1925) రచన చారిత్రక, శృంగార ఇతివృత్తాల సమన్వయంతో కూడిన నాటకం.మరియు సంగీత శశిరేఖ, సంగీత సావిత్రి సంగీత నాటక సాహిత్యంలోని ప్రాచీన ధోరణులను ఆధునిక వేదికపై పునఃప్రతిష్ఠించాలన్న ప్రయత్నం కనిపిస్తుంది.

**స్వరాజ్య రథము- జాతీయోద్యమ ప్రేరణతో నిండిన దేశభక్తి నాటకం**

1920 నాటి గాంధీజీ రాజకీయ రంగప్రవేశం భారతీయులలో అపారమైన చైతన్యాన్ని సృష్టించినది. ఈ కాలానికే చరిత్రత్మకంగా 'రాష్ట్రీయోద్యమ నాటకాల యుగం' అని వ్యాఖ్యానించవచ్చు.గాంధీయ ఉద్యమ ప్రభావముతో నాటకరంగంలోకి ప్రవేశించిన మొదటగా దామరాజు పుండరీకాక్షుడు నిలుస్తాడు. వీరు రచించిన " స్వరాజ్య సోపానం" ప్రథమ నాటకం గా నిలుస్తుంది. ఈ నాటకంలో 'శీనప్ప' అనే పాత్ర ద్వారా గాంధీజీ భావనల పరోక్ష ప్రతిరూపాన్ని ప్రతినిధిగా చూపారు. బ్రిటీష్ ప్రభుత్వం ఈ నాటకాన్ని నిషేధించడం, కాలప్రమాణంగా అందులోని దేశభక్తిని సాక్ష్యంగా నిలబెడుతుంది. ఈ ప్రభావము వల్లే సోమరాజు "స్వరాజ్య రథము" అనే నాటకాన్ని రచించారు. ఇది "తిలక్ రాయభారం" అనే అత్యంత ప్రజాదరణ పొందిన స్వతంత్ర నాటకాన్ని విస్తరించి రచయిత రాశారు. మిగతా రచనలలో ప్రతిజ్ఞా శౌకతాలీయము,పాంచాల పరాభవము,రామరాజ్య స్థాపనము,రథయాత్ర అని కలిపి మొత్తం ఐదు అంకాల రూపంలో రచించారు.ఈ నాటకంలో కనిపించే పాత్రలు గాంధీ, గోఖలే, తిలక్, షౌక్ ఆలీ, దేవేంద్రుడు, భరతమాత, పాంచాలి, విక్టోరియా రాణి ఇవన్నీ నాటకీయ రూపకాలే గాని, ఇందులో ముడిపడిన చైతన్య లక్ష్యం అత్యంత స్ఫూర్తిదాయకంగా ఉంది. డా. అయాచితం శ్రీధర్, నాగమణి దంపతులు హైదరాబాద్ ప్రాచ్యలిఖితం ఆధ్వర్యంలో స్వరాజ్య రథము నాటకాన్ని సంపాదించి 2002లో పునర్ముద్రించారు. ఇలా దీర్ఘకాలంగా విస్మృతిలోకి వెళ్లిన దేశభక్తి సాహిత్యానికి కొత్త వెలుగు వచ్చింది.

**రంగూన్ రౌడీ - పతిభక్తి నాటకముగా**

1930 దశకంలో సోమరాజు రామానుజరావు రచించిన రంగూన్ రౌడీ నాటకం ఒక విశిష్టమైన సామాజిక అంశాన్ని స్పృశించిన పతిభక్తి ప్రధాన నాటకం. ఈ నాటకంలో కేంద్రకథగా నార్త్ బర్మాలోని రంగూన్ ప్రాంతపు నేపథ్యం ఉండగా, ఆమె భర్త పట్ల ఓ భార్య గల దృఢమైన ఆత్మనిబద్ధత, పట్టుదల ప్రధానంగా చర్చకు వస్తుంది. కథ పతిభక్తికి ప్రతీకగా కొనసాగినప్పటికీ, నాటక ప్రదర్శన ప్రారంభ దశలో అనేక విభేదాలకు దారితీసింది.రంగూన్ వాసులు, ఈ నాటకపు శీర్షికపై అభ్యంతరం వ్యక్తం చేశారు.తమ ప్రాంతాన్ని అపహాస్యానికి గురిచేసేలా ఉందని ఆరోపించారు.అటువంటి సందర్భంలో రచయిత సోమరాజు స్వయంగా రంగ ప్రవేశించి, "ఈ పేరు నాయకుడి ధైర్యానికి ప్రతీక, వీరత్వ సూచకము" అని స్పష్టం చేశారు. ఇంకా, నాటకం పూర్తిగా చూసిన అనంతరం అభ్యంతరం ఉంటే ప్రదర్శన ఆపుతానని విన్నవించారు. ఇది సోమరాజు రాజనీతి దూరదృష్టిని, ప్రజాసంబంధ నైపుణ్యాన్ని సూచిస్తుంది (సోమరాజు రామానుజరావు, రంగూన్ రౌడీ ఆధారంగా ప్రతిపాదన) చివరికి బర్మా పోలీసులు ప్రదర్శనకు భద్రత కల్పించడంతో నాటకం విజయవంతంగా ప్రదర్శించబడింది. ఈ నాటకంలో కథానాయకుడి పాత్ర పోషించిన దోమ్మేటి సూర్యనారాయణకు ఇది కీలకమైన మలుపుగా నిలిచింది. ఆయనకు ప్రజల లో మంచి పేరు తెచ్చి పెట్టింది. "రంగూన్ రౌడీ" అనే పదాన్ని రచయిత పునర్ నిర్వచిస్తూ, "పరిస్థితులను ఎదిరించే ధైర్యవంతుడి చిహ్నంగా" నిలిపారు. ఇది రచయిత ప్రతిభకు నిదర్శనం.

ఈ నాటకం పట్ల తెలుగు సినిమా రంగం ఆసక్తి చూపింది. సినీ పితామహుడిగా పిలువబడే హెచ్.ఎమ్. రెడ్డి గారు, ఈ నాటిక హక్కులు కొనుగోలు చేసి, కొన్ని మార్పులు చేసి, గృహలక్ష్మి (1938) అనే చిత్రంగా రూపొందించారు. ఇది మొదటి తెలుగు సోషియో డ్రామా చిత్రం కూడా.

**చారిత్రక-పౌరాణిక నాటక రచనా ప్రక్రియ**

భారత జాతీయోద్యమ ప్రేరణ, పౌరాణిక ఉద్ధరణ, చారిత్రక స్ఫూర్తి ఇవన్నీ సోమరాజు రామానుజరావు రచనా జీవనంలో విలీనం కావడం విశేషం. వీరి తొలి రచన మంజుమతి చారిత్రక నాటకంగా వెలువడింది. " ఈ నాటకాన్ని రచయిత తన తల్లిదండ్రులకు అంకితమిచ్చిన విధానం, వ్యక్తిగత అనుబంధాలను సాహిత్యంలో జోడించే ఆయన ధోరణిని తెలియజేస్తుంది. " (గద్వాల వాసుదేవశాస్త్రి, తెలుగు నాటక పర్యాలోకనం, 1957) సోమరాజు రచించిన పద్మవ్యూహం (1930) నాటకం భావోద్వేగ చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుంది.ఈ నాటకంలో అభిమన్యుని రూపంలో జన్మించిన పుత్రుడు భరత మాతకు స్వాతంత్ర్యాన్ని సాధించాలని తపనతో ఉంటాడు. ఇది నేరుగా జాతీయోద్యమ భావనను ప్రతిబింబిస్తుంది. అభిమన్యుని వీర మరణం రూపకంగా భారత యువత రక్తసిక్త త్యాగాన్ని రచయిత ప్రతిపాదించారు. వీరి కాలకేతనం అనే నాటకం కాల్పనిక, ఊహాజనితంగా ఉంది. ఇందులో కాలకేతన మహారాజు తన స్వార్థ రాజకీయాల కారణంగా హత్యాకాండకు పాల్పడి చివరికి తన ప్రాయశ్చిత్తంగా ఆత్మహత్య చేసుకుంటాడు. ఇది పాలనా విఫలతపై రచయిత వ్యక్తీకరించిన ధ్వనితాత్మక విమర్శగా భావించవచ్చు. పత్ని ప్రతాపం అనే నాటకం లో అనసూయ సతీధర్మాన్ని పరీక్షించేందుకు త్రిమూర్తులు మానవ రూపంలో పరీక్షకు వస్తారు. ఈ నాటకానికి 'సతీ అనసూయ' అనే ఉపశీర్షిక ఉంది. ఇది స్త్రీ శక్తి, ప్రాణస్థితి పట్ల రచయితకు ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. ధరణీకోట నాటకం రెడ్డి రాజుల పరిపాలనను ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని రాశారు.ఇందులో రెండు రెడ్డి సంగ్రామ వివరాలు చిత్రికరించారు. మహా భక్త విజయం (1924) అనే నాటకం గజేంద్ర మోక్షం, పరిక్షితు, కుచేలుడు, మార్కండేయ, ధృవ కథల సమ్మేళనంగా రూపుదిద్దుకుంది. " ఇది మొదట 6 గంటల పాటు ప్రదర్శించబడింది. తరువాత, సరస్వతి నాట్య మండలి దీనిని 3 గంటల నాటకంగా మలిచింది." (ఆత్రేయ, తెలుగు భక్తి నాటక వైఖరి, 1971)

**నవలా సాహిత్యం**

వీరి నవలల శైలి నాటకాత్మక రచన విధానంతో కలగలిపినదిగా ఉండటం విశేషం.జగన్మోహిని (1914) రచనలో పౌరాణిక ఇతివృత్తానికి ఆధునిక భాషా శైలిని జోడించడం విశేషం.హైమవతి (1916) నవల సామాజికంగా సున్నితమైన అంశాలపై స్పందన గా ఉంటుంది.విషవాహినీ, రక్తజ్వాల అనే నవలలు ప్రజల ఆత్మవేదనకు ప్రతిరూపాలు.వీరి ఇతర రచనలలో నీవేనా కథగా కనిపించినా, దీనిలోని సంభాషణలు, భాష ప్రయోగం నాటక యత్నాన్ని సూచిస్తాయి. చల్ మోహన రంగా పాట ప్రజాశ్రేయస్కర సాహిత్య ధోరణిలో ఉంటుంది. వీరి అముద్రిత రచనల ద్వారా వారి సాహిత్య సామర్థ్యం ఇంకా వెలుగు చూడాల్సిన కోణాలలో ఒకటిగా నిలుస్తుంది.

లిఇతర ప్రసిద్ధ రచనలులి

దానవీర కర్ణ నాటకాన్ని సోమరాజు,రంగూన్ ఎంపైర్ పార్సీ థియేటర్ వారు ప్రదర్శించిన గుజరాతీ నాటకం నుంచి స్ఫూర్తితో రచించారు. వెలగల వెంకటరెడ్డి కోరిక మేరకు ఈ రచన రాశారు . అదే విధంగా సక్కుబాయి అనే నాటకానికి చందాల కేశవదాసు ముందుమాట రాశారు.ఇది ఆ కాలపు నాటక రంగానికి సంబంధించిన సాహిత్య సహకార భావనను వెల్లడిస్తుంది). వేదాల వెంకటరాయశాస్త్రి రచించిన ప్రతాపరెడ్డి నాటక ఇతివృత్తాన్ని సోమరాజు యుగంధర విజయంగా 1926లో మలిచారు. ఇది ఇతివృత్త ఆధారంగా వినూత్న శైలిని ఆవిష్కరించే సోమరాజు విశేషాన్ని తెలియజేస్తుంది. అంతేకాకుండా, కాళ్లకూరి నారాయణరావు రచించిన చింతామణి (1918) ఇతివృత్తాన్ని ఆధారంగా తీసుకుని సోమరాజు 1929లో అదే పేరు మీద నాటకాన్ని రచించడం వారి శిల్ప ప్రావీణ్యానికి నిదర్శనం.

ఇన్ని రచనలూ కలిగిన సోమరాజు రామానుజరావు పేరిట గుర్తుకు వచ్చే రెండు ప్రధాన నాటకాలు పద్మవ్యూహం మరియు మహా భక్త విజయం. మొదటిది జాతీయ స్ఫూర్తిని, రెండోది భక్తి భావాన్ని ప్రతినిధి గా ఉన్నాయి.

**ఇతర విశేషాలు**

సోమరాజు రామానుజరావు రచనా వైవిధ్యం నాటక రచనలకే పరిమితం కాకుండా గేయరచనల వరకూ విస్తరించింది. ఆయన రచించిన గీతాలలో "కొడకా పిచ్చోడా", "చల్ మోహన్ రంగ", "సిరి సిరి మువ్వ" లాంటి పాటలు ప్రజాదరణ పొందినవిగా భావించవచ్చు. అయితే " ఇవి కేవలం వినోదాత్మక గేయాలుగా కాకుండా, సామాజిక, రాజకీయ సంకేతాలుగా కూడా అన్వయించదగినవిగా అభిప్రాయపడినవారు ఉన్నారు. " (చెంపకేశవ శాస్త్రి, తెలుగు నాటక



సాహిత్య పరిణామం, 1982). 1914లో సోమరాజు ప్రారంభించిన సృజన వినోదిని అనే నాటక సంస్థ, స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశభక్తి, చైతన్యానికి నాటకం మాధ్యమంగా నిలిచింది. ఈ సంస్థ ద్వారా ఎన్నో జాతీయోద్దీపక నాటకాలు ప్రదర్శించబడ్డాయి. ముఖ్యంగా " 1922లో ఆయన రచించిన స్వరాజ్య రథం నాటకం బ్రిటీషు పాలకులకు ఆగ్రహాన్ని కలిగించింది.దానితోనే ఆయనపై ప్రభుత్వం 1922 జూన్ 26 న జీవో నెం. 466 ద్వారా నిషేధాన్ని విధించింది " (అయాచితం శ్రీధర్, ప్రాచ్య లిఖిత గ్రంథమాలిక). ఈ పరిణామం కారణంగా సోమరాజు తన భార్యతో కలసి అజ్ఞాత జీవితం ప్రారంభించవలసి వచ్చింది.వారు బర్మా రాజధాని రంగూన్ చేరుకుని అక్కడ ఆనంద్ ప్రెస్ స్థాపించి స్వీయ ప్రెస్ మాధ్యమంగా తెలుగు పత్రికను నడిపారు. అదే పత్రికలో రంగూన్ రౌడీ నాటకం తొలి సీరియలుగా ప్రచురితమైంది.



**ఉపసంహారం**

సోమరాజు తాము పుట్టిన గ్రామమైన దుమ్ముగూడెంలో గ్రంథాలయం స్థాపించి సేవా నిరతన ను ప్రదర్శించాడు. అయితే 1953 వరదల సమయంలో ఆ గ్రంథాలయం ధ్వంసమైపోయినది.అంతేకాక, ఆయన స్వతహాగా తయారుచేసిన స్వాతంత్ర్యోద్యమానికి సంబంధించిన తోలుబొమ్మలు 1970లో లంకపల్లి అగ్నిప్రమాదంలో కాలిపోయినట్టు సమాచారం(అయాచితం శ్రీధర్, ముందుమాటలో పేర్కొన్న వివరాలు). సోమరాజు రామానుజరావు మనవడు ఇందుర్తి రామానుజ రావు ఇంటిలో ఆయన చిత్రపటాన్ని పరిశోధకులు కనుగొనడం, సోమరాజు సాహిత్య వారసత్వం కొనసాగుతున్నదనే సంకేతంగా భావించవచ్చు. చివరి జీవన దశ ఆయన రంగూన్లో గడిపారు. అక్కడే 1934 నవంబర్ 14 న కన్నుమూశారు.

డా. ఐ. చిదానందం
**తెలుగు అధ్యాపకులు**
**వెల్దండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ**
**నాగర్ కర్నూల్ జిల్లా**
**చరవాణి - 8801444335.**

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు..ఎమ్మెల్యే విజయ్

**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూన్ 17 అక్షరం న్యూస్:** ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలాగా చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు మండలంలోని పెద్దంపేట, లక్ష్మీపూర్, ఆరేపల్లి, మల్యాల, మీర్జంపేట గ్రామాల్లో మంగళవారం రోజున పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అనంతరం మిర్జాంపేట గ్రామం 13 లక్షల రూపాయలతో దాతల సహాయంతో నిర్మించిన రామాలయం షెడ్డును ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రైతు భరోసా ఈ వర్షాకాల పంటకు ఈ తొమ్మిది రోజులలో ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎంత మంది రైతులకు ఎంత భూమి ఉన్న రైతు భరోసా పడుతుంది అన్నారు. ఇప్పటికే రెండు ఎకరాల వరకు ప్రభుత్వం అందజేసింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసాతో పాటు, రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం వలన రైతులకు ఎంతో లాభం కలుగుతుంది అన్నారు. రైతుకు లాభం చేసిన ప్రభుత్వం ఈ 30 ఏళ్లలో నేను ఎప్పుడూ చూడలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతుకు ఎంతో లాభం జరుగుతుంది అన్నారు. నేను నియోజకవర్గంలో పాదయాత్ర చేసేటప్పుడు ఒక్క గింజ కటింగ్ లేకుండా ధాన్యం అందిస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఏ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం అందించడం జరిగింది అన్నారు. అంతేకాకుండా ఈ వేసవి కాలంలో టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించి రైతుల పంటలను కూడా కాపాడడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక ,మట్టి మాఫియా జోరుగా జరిగిందని నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఇసుక మాఫియాను అరికట్టి ఎవరైనా ఇల్లు కట్టుకుంటే వారికి ట్రాక్టర్ల ద్వారా తీసుకపోయేందుకు వెసులుబాటు కల్పించాను అన్నారు. ఈ నియోజకవర్గంలో అక్కడక్కడ చెరువులలో ఇటుక బట్టీల



యజమానులు ప్రస్తుతం బట్టీలకు మట్టిని ప్రభుత్వానికి లారీకి రూపాయలు 2700 జిల్లా కలెక్టర్ ధర నిర్ణయిస్తే ఆధర ప్రకారమే బట్టి యజమానులు మట్టిని తీసుకపోతున్నారు అన్నారు. ఈ మట్టి తీసుకపోవడంలో నేను ఎలాంటి అవినీతికి పాల్పడిన ఎవరైనా నిరూపిస్తే దానికి సిద్ధంగా ఉన్నానని మిర్జంపేట రామాలయం లోని ఈ దేవుని సాక్షిగా చెప్పుతున్నానని సవాల్ విసిరారు. మట్టి తీసుకపోయే యజమానులు రేపు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇటుక తక్కువ ధరకు ఇవ్వాలని వారికి చెప్పడం జరిగిందని వారు అందుకు అంగీకరించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామాల్లో ఎంతమంది కి భూమి ఉండి కట్టుకునే ఆలోచన ఉంటే అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పెద్దంపేట గ్రామంలో 2009లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పందిళ్ళ, లక్ష్మీపూర్, పెద్దంపేట మీదుగా కాల్వ శ్రీరాంపూర్ కోటి రూపాయలతో బీటీ రోడ్డు వేయించాను అన్నారు. 2009 నుంచి 2014 వరకు నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ఏ గ్రామాల్లో చేసిన అభివృద్ధి ఎక్కడ కనబడడం లేదన్నారు. మిర్జంపేట సమ్మక్క సారలమ్మ జాతర రోడ్డుకు బీటీ రోడ్డు వేయిస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు అన్నారు. వరితో పాటు రైతులు పంట మార్పిడి చేసి అధిక లాభాలు పొందాలని రైతన్నలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లంక సదయ్య, వంగల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య,మునీర్,తుల మనోహర్ రావు,శివకృష్ణ, బంగారి రమేష్, మాదాసు సతీష్, ఎండీ సజ్జు, సబ్బానీ రాజమల్లు, ఓరిగంటి కొమురయ్య, రానవేణి శ్రీనివాస్, గీస రాజు, ఎండి ఇబ్రహీం,మరియు మండల నాయకులు మరియు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ఎంపీడీవో పూర్ణచందర్ మరియు ఆయా గ్రామాల ప్రజలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలకు నూతన కోర్సుమంజూరు

**కళాశాలలోసకల సౌకర్యాలతో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహ సౌకర్యం**

**నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి సంబంధించిన బోధన**

**ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలు**

**కళాశాలలో చేరి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలి కళాశాల ప్రిన్సిపల్ : డాక్టర్ ఇ లక్ష్మి నారాయణ**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 17/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఫార్మర్ ట్యూటికల్స్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ క్వాలిటీ నూతన కోర్స్ మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయ ణ తెలిపారు కళాశాలలో ఇతర డిగ్రీ కోర్సులలో అడ్మిషన్లకు సంబంధించి మూడోదశ దోస్తు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ఆయనపేర్కొన్నా రు కళాశాలలో చదివే విద్యార్థులకు సకల సౌకర్యాలతో పాటు విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహ సౌకర్యం ఉందని అన్నారు విద్యార్థుల కు నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి సంబంధించి న బోధన ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాల కోసం విద్యార్థులకు కళాశాల లో నిరంతరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలి పారు ఎల్లారెడ్డి పరిసర ప్రాంత విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వి నియోగంచేసుకోవాలని సూచించారు దోస్త్ ఆన్లైన్ సేవలకు సంబంధించి విద్యార్థులకుఎటువంటి సందేహాలు ఉన్న 9951479110 నెంబర్ కు సంప్రదించవచ్చని తెలిపారు




# కేంద్ర మాజీ మంత్రి శ్రీమతి. రేణుకా చౌదరి ని ఘనంగా సన్మానించిన.. టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు.





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17/ వైరా (అక్షరంన్యూస్)** కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ని వారి నివాసం నందు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు నాయకత్వంలో వైరా నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెళ్లి శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిల్లో వైరా నుండి కట్ల రంగారావు కి అవకాశం శ్రీమతి రేణుకా చౌదరి కల్పించినందుకు కృతజ్ఞతతో పార్టీ శ్రేణులు వారిని ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. అనంతరం వైరా కాంగ్రెస్ పార్టీ శ్రేణులని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కట్ల రంగారావు గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాల్లో పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అటువంటి వ్యక్తికి నా ద్వారా పార్టీలో అవకాశం కల్పించడం మంచి శుభ సూచకమని పార్టీలో కష్టపడ్డ వారికి ఎవరికైనా గుర్తింపు లభిస్తుందని వారి పేర్కొన్నారు. రేణుక చౌదరి ని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, కట్ల సంతోష్, సయ్యద్ అన్వర్ పాషా, గుత్తికొండ వీరబాబు రేచర్ల పుల్లయ్య , పాణెం. భాస్కర్, గుడిమల్ల రత్తయ్య, యామాల భాస్కర్, షేక్ రసూల్, నల్లమల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ రఘురాం రెడ్డి ఔదార్యంతో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు..

**క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసిన**

**పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణ కుమారి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ పాల్గొన్న ఐఎన్ టీయూసీ బాధ్యులు**

**వివిధ అడ్డాల నుంచి అధిక సంఖ్యలో హాజరైన ఆటో డ్రైవర్లు**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (అక్షరంన్యూస్)**
ఖమ్మం:పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఔదార్యం చూపి ఆటో డ్రైవర్ల కోసం ఖాకీ చొక్కాలను సిద్ధం చేయించారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో మంగళవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ వివిధ అడ్డాల నుంచి తరలివచ్చిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా.. మద్దినేని స్వర్ణకుమారి మాట్లాడుతూ.. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్లకు.. యూనిఫామ్ చొక్కాలను ఎంపీ సమకూర్చడం..ఎంతో సంతోషకరమని అన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కార్మికులందరికీ ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్. విప్లవ్ కుమార్, కార్పొరేటర్ దొడ్డా నగేష్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికిపల్లి శ్రీను, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, సంఘం బాధ్యులు సిద్ధల నగేష్, తోట సైదులు, కే. మధు, ఏ.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా బాలే

## ... సన్మానించిన బిజెపి నాయకులు కుమార్

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూన్ 17 అక్షరం న్యూస్:**
వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐ జే యు)పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య రిపోర్టర్ గంగారం వాస్తవ్యులు బాలే శివప్రసాద్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే .టి యు డబ్ల్యూ జే. ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన బాలే శివప్రసాద్ ను మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల



కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు ఆర్ఎంపీ వైద్యులు ఉప్పుల కుమార్ శాలువాతో సత్కరించి, మెమెంటోగా పెన్ను అందజేసి అభినందించారు. ఆయన వెంట తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్. నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 17:**
రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేస్తుండడంతో మండల కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయక లతో పాటు రైతులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, లింగాజీ, జిల్లా య వజన కాంగ్రెస్ అద్యక్షుడు బొనాసి క్రాంతికుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి. బాషుమియా, తోటకూరి రమేష్, పర్మ సిద్దేశ్. బంద కుమార్, నాయకులు గాదె మహేందర్ రెడ్డి, ఇబ్రహీం పాష, గౌరిగె రవి, కావటి బాస్కర్, తాటికొండ వెంకటేష్ యాదవ్, కొయ్యడ ప్రభాకర్, లోనే శ్రావణ్ కుమార్, గడ్డమీది కిరణ్, కదారి రవి, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణంను త్వరితగతిన పూర్తి చేయాలి

**జనగామ జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 17:**
దివ్యాంగుల ఉపాధి కల్పన కోసం మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ రోడ్డు పాతబీసీ హాస్టల్, నవభారతి మండల సమాఖ్య నైబర్ హుడ్ సెంటర్ (దివ్యాంగుల మనోవికాస కేంద్రం) స్థలంలో ఏర్పాటు చేసే బిపిసిఎల్ పెట్రోల్ బంక్ స్థలంను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు నెలల్లో పెట్రోల్ బంక్ నిర్మాణం పూర్తయ్యేటట్లు సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశం చారు. బిసి హాస్టల్ స్థలంను డిఆర్డీవో పేరు మీదకు బదిలీ చేసే ప్రక్రియను పూర్తి చేసి, బంక్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్.వసంత, ఏడిఆర్డీవో ఎండి.సూరుద్దీన్, తహసీల్దార్ మోహ్మిన్ ముక్తాబ,డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం సారయ్య, సీసీ జంపయ్య, రేణుక,లలిత పాల్గొన్నారు

# ఒలింపిక్ డే రన్ టి షర్టులు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ .......



**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా, జూన్ 17 (అక్షరంన్యూస్)**
భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 వ తేదీ అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భముగా బద్రాద్రి కొత్తగుడెం జిల్లా లో జరుగు ఒలింపిక్ డే రన్ టి షర్టులను జిల్లా కలెక్టరు జితేశ్ వి పాటిల్ ఆవిష్కరించారు . ఈ సందర్భముగా అయన మాట్లడుతూ ఒలింపిక్ క్రీడలలో దేశం తరపున ఫల్గుని పతకం గెలుపొందడం క్రీడాకారుని అంతిమ లక్యం అని అటువంటి ఒలింపిక్ క్రీడల ప్రధాన్యతను ఒలింపిక్ డే రన్ నిర్వహణ ద్వారా జిల్లా లో బాలబాలికలను క్రీడల వైపు ప్రోత్సహించాలని నిర్వాహుకులను కొరారు . ఈ సందర్భముగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ సక్ .సాబీర్ పాషా మాట్లడుతూ ఈ రన్ 18 వ తేదీ పాల్వంచ ,స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ నుండి కొత్తగుడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఒలింపిక్ క్రీడాజ్యోతి ని వెలిగించి ఒలింపిక్ డే రన్ ప్రారంబిస్త్రాని 19 వతేది అశ్వారావుపేట ,20 వతేది భద్రాచలం ,21 వ తేదీ మణుగూరు ,22 వతేది ఇల్లందు ,23 వ తేదీ కొత్తగుడెంలో ముగిస్తుందని తెలిపారు.జిల్లా క్రీడల అధికారి ఎం .పరమధామరెడ్డి మాట్లడుతూ ఈ ఒలింపిక్ రన్ నిర్వహణలో తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు .ఈ కార్యక్రములో జిల్లా ఒలింపిక్ డే రన్ వర్కింగ్ ప్రెశిడెంట్ వై .వెంకటేశ్వర్లు ,చైర్మన్ కె.మహిధర్ ,ప్రధాన కార్యదర్శి ఈ.శ్రీదర్ ,జాయంట్ సెక్రటరి పి .నాగేందర్ ,జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెశిడెంట్ మంజులాల్ ,కార్యదర్శి నాగలక్ష్మి ,జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరి వాసిరెడ్డి నరేశ్, అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు తపస్విని పాల్గున్నారు .

